విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 03 జనవరి 2025 8 పేజీలు

కొత్త పింఛను అందని ద్రాక్షేనా?

- ఆశావహుల్లో అసంతృప్తి
- బోగస్ పింఛన్లు తొలగించాలంటున్న ప్రభుత్వం
- వికలాంగుల పింఛన్లలోనే బోగస్ లబ్ధిదారులున్నారా?

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఇచ్చే పింఛన్లు పెంచినప్పటికీ కొత్త పింఛన్లు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేయడంతో ఆశావహుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జనవరి నుంచి కొత్త పింఛన్లు ఇస్తామని చెబుతూ వచ్చిన కూటమినేతలు ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడంతో విమర్శలకు దారితీస్తున్నది. తాజాగా తల్లి తండ్రి లేని పిల్లలకు జనవరి నుంచి పింఛన్లు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అది ఎంతవరకు సఫలీకృతం అవుతుందో అధికారులకే తెలియాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన వికలాం గులు, వితంతు, ఒంటరి మహిళ పింఛన్లలో పెద్ద ఎత్తున బోగస్‌వి ఉన్నట్లు ప్రచారం చేసింది. దీనిలో భాగంగా ఇప్పటికే కొన్ని పింఛన్లను తొలగించినట్లు సమాచారం. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల రాష్ట్రస్థాయి సమావేశంలో కూడా బోగస్ పింఛన్లను ఏరివేయాలని చెప్పటం ఇందుకు తార్కాణం. ఇలా పింఛన్లు తొలగిస్తే ప్రభుత్వంపై గత ప్రభుత్వం మాదిరి వ్యతిరేకత వస్తుందని అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలుస్తోంది.

విశాలాంధ్రబ్యూరో-ఏలూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కీలకమైన హామీలలో ఒకటి పింఛన్ల పెంపు. రూ.3 వేలు ఉన్న సామాజిక భద్రతా పింఛను రూ.4 వేలుకు

పెంచారు. దివ్యాంగులకు రూ.3 వేలు ఉన్న పింఛను ఏకంగా రూ.6 వేలకు పెంచారు. ఈ రెండు కూడా సర్కారు ఏర్పడేందుకు దోహదపడ్డాయి. అనుకున్నట్లుగానే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని అమలు చేశారు. వికలాంగులకు రెండు నెలల బకాయి ఇవ్వలేదు. కానీ వృద్ధులు,వితంతు పింఛన్లకు మాత్రం రూ.4 వేలచొప్పున రెండు నెలల బకాయి కలిపి ఇచ్చారు. దీంతో ఇతర పథకాలు ఆలస్యం చేసినా పెద్దగా మైనస్ కాలేదు.ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇవ్వడం, అవి కూడా ▶మిగతా 2లో..

స్ఫూర్తి ప్రదాత బర్ధన్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డేగా ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు: నిరంతర స్ఫూర్తి ప్రదాత ఎ.బి. బర్ధన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ కొనియాడారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, కార్మిక నేత, ఎ.బి.బర్ధన్ 9వ వర్ధంతి ఆర్.ఆర్.పేట, స్ఫూర్తి భవన్‌లో జరిగింది. ఎ.బి.బర్ధన్ చిత్ర పటానికి డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పోరాటాల పట్ల ఆకర్షితుడైన బర్ధన్ దేశ స్వాతంత్ర్యంలో పాల్గొని ఆ స్ఫూర్తితో భారత కమ్యూనిస్టుపార్టీలో అంచలంచెలుగా ఉన్నత పదవులు నిర్వహించిన మహా మేధావి బర్ధన్ అని కొనియాడారు. గిరిజన హక్కుల చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లాంటి అనేక చట్టాలను సాధించడంలో బర్ధన్ కృషి అద్వితీయమని,దాదాపు ఏడు దశాబ్దాల పాటు ప్రజలకు,దేశానికి సేవ చేసిన గొప్ప స్ఫూర్తి ప్రదాత బర్ధన్ ఆశయాలను సాధించడమే ▶మిగతా 2లో..

నగరాభివృద్ధే లక్ష్యం

కమిషనర్ కేతన్‌గార్గ్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్ధే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని కమిషనర్ కేతన్‌గార్గ్ చెప్పారు. గురువారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో

పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ కేతన్‌గార్గ్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రానున్న పుష్కరాలకు సంబంధించి రెండు ▶మిగతా 2లో..

సకాలంలో రోడ్ల పనులు పూర్తి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రోడ్ల పనులు మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ షణ్మోహన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు, వేములపాలెం, పెద్దిపాలెం, ఉత్తరకంచి గ్రామాల్లో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని

ఆక్సిజన్‌ప్లాంట్, గైనిక్, మెటర్నిటీ, చిన్న పిల్లలు వార్డులను, మరుగుదొడ్లను పరిశీలించి, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డులో వైద్య సేవలు పొందుతున్న మహిళతో మాట్లాడి హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు, వైద్యుల ప్రవర్తన, భోజన వసతి వంటి వివరాలను ఆరా తీశారు. అనంతరం లంపకలోవ మీదుగా వేములపల్లి చేరుకుని గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలను పరిశీలించారు. నూతన పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి నూతన పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు, మరుగుదొడ్లు ▶మిగతా 4లో..

జమ్మి శ్రీనివాసరావు మృతి సీపీఐకి తీరని లోటు

సంతాప సభలో వక్తలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సీపీఐ కొయ్యలగూడెం మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ఆశయాలు నెరవేరుస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం మంగపతి దేవి పేట గ్రామంలో జమ్మి శ్రీనివాసరావు సంతాప సభ సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాడిగడప ఆంజనేయ రాజు అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ శ్రేణులు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో డేగా ప్రభాకర్ మాట్లాడుతూ జమ్మి శ్రీనివాసరావు

2002లో సీపీఐ మండల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి అప్పటినుండి పార్టీ తరఫున అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని అన్నారు. మండలంలో ఎర్రంపేట, రాజవరం, తిమ్మన కుంట గ్రామాలలో భూ పోరాటాలు చేసి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే క్రమంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై శ్రీనివాసరావు అనేక పోరాటాలు కొనసాగించే వారని ,శ్రీనివాసరావు మృతి చెందడం సిపిఐకి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీనివాసరావు కొయ్యలగూడెం పట్టణంతో పాటు,గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలపై పోరాటాలు చేశారని తెలిపారు. రైతులు పండించుకుం టున్న పంటకు నీరు ఉండడం లేదని, చింతలపూడి ఎత్తిపోతల కాలువ ▶మిగతా 4లో..

ఉప్పుటేరుపై ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర- కైకలూరు : కైకలూరు నియోజకవర్గంలో త్రాగునీరు, రోడ్లు, గృహనిర్మాణం, వివిధ శాఖల ప్రగతి, నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన సమస్యలపై రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే

డా. కామినేని శ్రీనివాస్ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు మాట్లా డుతూ కొల్లేరు ప్రాంతంను ముంపు ప్రమాదం నుండి రక్షించేందుకు ఉప్పుటేరుపై ఉన్న ఆక్రమణలను తొలగించి మరింత వెడల్పు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణ దారులకు నోటీ సులు జారీ చేసి, ఫిబ్రవరి, 1వ తేదీ నుండి ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు చేపట్టా లన్నారు. ఉప్పుటేరు డ్రైన్ 12 వేల క్యూసెక్కుల నీటి విడుదల ▶మిగతా 4లో..

రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలోని కొణిజర్లలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజు పాల్గొన్నారు. ఈ సదస్సులో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ

రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాలలో ఉన్న భూమి వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం కలిగిందని తెలిపారు. రైతుల మధ్య వివాదాలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. భూమి వివాదాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్య తలెత్తినప్పుడు రైతులు సామరస్యంగా వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఒకరికొకరు సహకారంతో ఉంటే సమస్యలు తలెత్తవని తెలిపారు.రైతులకు రెవెన్యూ సదస్సులలోనే కాకుండా ఏవిధమైన సమస్య వచ్చినా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. నూజివీడు డివిజన్ పరిధిలో రెవెన్యూ సదస్సులు విజయ వంతంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సదస్సులో లింగపాలెం తహసీల్దార్ నజీమ్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నాగబాబు,గ్రామ రెవెన్యూ అధికారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు కె. సర్వేశ్వరరావు, కె. ఆనంద కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-1 కె.సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ఎంసి సభ్యులంతా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రగతి కార్యక్రమాలలో ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలని, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా అంకం వెంకటేశ్వరరావు, కె.అజరయ్య, ఎన్. డేవిడ్ రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.పుష్పలత, ఎస్. శారద, తాడి ప్రసాద్ పాల్గొన్నారు.

ఉండి పోలీస్ స్టేషన్కు నూతన వాహనం

విశాలాంధ్ర- ఉండి : స్థానిక ఉండి పోలీస్ స్టేషన్కు నూతన బొలెరో వాహనం స్థానిక శాసనసభ్యులు, శాసనసభ సభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు వితరణ చేశారు. నియోజకవర్గంలో ఉండి, కాళ్ల, ఆకివీడు, పాలకోడేరు మండలాలకు ఆయా పోలీస్ స్టేషన్లకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ

పోలీసులకు నూతన వాహనాల అవసరం ఎంతైనా ఉందన్నారు. శాంతి భద్రతల విషయంలో సకాలంలో సంఘటన స్థలాలు చేరుకోవడానికి నూతన వాహనాలు కీలకపాత్ర వహిస్తున్నాయని పేర్కొన్నారు. పాత వాహనాలతో పోలీసులు అనేక అవస్థలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీస్ కీలకమన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లకు నూతన వాహనాలు సమకూర్చడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ. జగదీశ్వరరావు, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధే లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

పర్యాయాలు ఉన్నతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. 2027లో జరిగే పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఘాట్ ల విస్తరణ, కొత్త ఘాట్ల ఏర్పాటు, ఘాట్ లకు వచ్చే ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వంటి అంశాలపై దృష్టి పెడుతున్నట్లు ఆయన చెప్పారు. రోడ్ల విస్తరణకు సంబంధించి స్థానికుల అంగీకారం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కార్పొరేషన్కు ఆదాయం పెంచుకోవడానికి తగిన మార్గాలను అన్వేషిస్తున్నట్లు కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. ఇప్పటికే పెట్రోలు బంకు క్వారీ ఏరియాలో ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. ఆస్తి పన్ను బకాయిలు, ఖాళీస్థలాలపై పన్ను వసూలుపై దృష్టి పెట్టడం వలన రు. 58కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చిందని ఆయన తెలిపారు. 45కోట్ల రూపాయలతో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు.

స్వచ్ఛత సర్వేక్షన్ లో కార్పొరేషన్ చేస్తున్న కృషికి సింగిల్ డిజిట్ గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట రమణ, ఎస్ఈ పాండురంగారావు, సిపి కోటయ్య, హెల్త్ఆఫీసర్ డా. వినూత్న, మేనేజర్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

బర్దన్

(1వ పేజీ తరువాయి)

ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నాగపూర్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ అధ్యక్షుడుగా పనిచేస్తూ,దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని సీపీఐలో చేరడం ద్వారా దేశంలోని ప్రజల సమస్యలకు అనేక ఉద్యమాలు రూపొందించిన మహా మేధావి బర్దన్ అని కొనియాడారు. ఎఐటియుసి నాయకునిగా ఆయన గొప్ప కృషి చేశారని తెలిపారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిన 1925వ సంవత్సరంలోనే ఎబి బర్దన్ జన్మించారని, ఆయన విద్యార్థి దశ నుంచే పోరాటాల పట్ల ఆసక్తితో అనేక పోరాటాలలో పాల్గొన్నారని, బర్దన్ దేశంలోని కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబి, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బళ్ల కనక దుర్గారావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, జిల్లా సహాయ కార్యదర్శి గోర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షేనా?

(1వ పేజీ తరువాయి)

ఇంటికి పంపించడం, తానే స్వయంగా ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం వంటివి ముఖ్య మంత్రి చంద్రబాబుకు మంచి మార్కులు పడేలా చేశాయి. ఇతర సూపర్సిక్స్ పథకాలను కొంత ఆలస్యం చేసినా పెద్దగా దాని ప్రభావం కనిపించ లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి యూ టర్న్ తీసుకుంది. పింఛన్ గ్రాఫ్ పడిపోతోంది. అనర్హులైన వారిని తొలగించే కార్యక్రమానికి ముఖ్య మంత్రి పదేపదే శ్రీకారం చుట్టాలని చెప్పడంతో రూ.4 వేలు తీసుకుంటున్న వారిలో ఎక్కడా సంతోషం కనిపించ డం లేదు. నిజానికి కొన్నిచోట్ల అనర్హులు ఉన్న మాట వాస్తవమే అయినా ఇంత పెద్ద ప్రభుత్వం రూ.4 వేలు ఇవ్వకపోతేందా..? అనే మేధావుల ప్రశ్నలు కూడా ప్రభుత్వానికి ఇబ్బందిగా మారాయి.

క్షేత్రస్థాయిలో తెలుగు తమ్ముళ్లకు ఒత్తిళ్లు

ఎన్నికల సమయంలో తెలుగు తమ్ముళ్లు ఇళ్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆ సమయంలో వారు చాలామందికి పింఛన్ల హామీ ఇచ్చారు. ఇప్పుడు అవి నెరవేర్చాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం బోగస్ పింఛన్ల పేరుతో ఏరివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇది బెడిసి కొట్టే అవకాశం స్పష్టంగా ఉందని తెలుస్తోంది. మరోవైపు తాము అందరికీ ఇచ్చామని ఇప్పుడు ఎందుకు తొలగిస్తున్నారని వైసీపీ ఆందోళన చేస్తుంది. ఈ నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లపై క్షేత్రస్థాయిలో విపరీతమైన ఒత్తిడి పెరిగింది. మరోవైపు పింఛన్ల పెంపుతో కూటమి సర్కారుకు వచ్చిన గ్రాఫ్ పింఛన్ల ఏరివేతతో పడిపోయే ప్రమాదం ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

అర్హుల ఎదురుచూపులు

గత వైసీపీ ప్రభుత్వం పింఛన్ల కోసం 6 నెలలకు ఒకసారి దరఖాస్తు చేసుకునేలా నిబంధనలు విధించింది. కూటమి ప్రభుత్వం అలాంటి నిబంధన లేదని చెబుతూనే కొత్త పెన్షన్లకు ఇంతవరకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా పింఛన్ల పై సర్కారు ఒక నిర్ణయం తీసుకోకపోవటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.

కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు?

కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం నేటి వరకు జారీ చేయలేదు.గత ప్రభుత్వం ఇచ్చిన కార్డులను మారుస్తామని అనేకసార్లు చేసిన ప్రకటనకు ప్రభుత్వం ఇంతవరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. కొత్తగా ఉన్న అర్హులకు రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత పెన్షన్ ఇస్తారా..?వాటితో సంబంధం లేకుండానే పింఛన్లు ఇచ్చాక ఎదురుచూస్తున్న అర్హులకు రేషన్ కార్డు ఇస్తారా..? అనే విషయంలో ప్రభుత్వం తర్జన భర్జన పడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ గ్రాఫ్ తగ్గకముందే పింఛన్లపై సర్కారు ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. లేదంటే అసంతృప్తి జ్వాలలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదు.

CHANGE OF NAME

I, SARASWATHI LAKSHMI PRASANNA KOPPUROJU, D/o PANDU RANGARAO KOPPINEEDI, Residing at H.No.15-90, Medevari Street, Near High School, Veeravasaram, W.G.Dt., A.P. changed my name from **SARASWATHI LAKSHMI PRASANNA KOPPINEEDI, (Old Name)** to **SARASWATHI LAKSHMI PRASANNA KOPPUROJU (New Name).** Hence after all my Documents and Correspondence will be Continue with My New Name **SARASWATHI LAKSHMI PRASANNA KOPPUROJU.**

CHANGE OF NAME

We, **SIVARAM KOPPUROJU** and **SARASWATHI LAKSHMI PRASANNA KOPPUROJU** with our Daughter **GUNAADHYA SHREE VALLI KOPPUROJU (New Name)** presently residing at H.No.15-90, Medevari Street, Near High School, Veeravasaram, W.G.Dt., A.P., changed our Daughter Name from **GUNAADHYA SHREE KOPPUROTHU (Old Name)** to **GUNAADHYA SRI VALLI KOPPUROJU (New name).** Hence after all my Documents and Correspondence will be continue with New Name **GUNAADHYA SRI VALLI KOPPUROJU.**

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర -భీమవరం: రాయలం విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతులు, క్రొత్త బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. రాయలం, బలుసుమూడి, డి.ఎన్.ఆర్.కాలేజ్ రోడ్, బి.సి.కాలనీ, లెక్చరర్ వీధి, రామలక్ష్మీనగర్, గొల్లవానితిప్పరోడ్డు, ప్రకాష్ నగర్, గొర్లమూడి, కొమరాడ, దేగాపురం, అనాకోడేరు, తుమ్మగొప్పు, ఈలంపూడి, గ్రామాలతోపాటు రాయలం, అనాకోడేరు, కొమరాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రహదారులకు మహర్దశ

విశాలాంధ్ర - కామవరపుకోట : కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు మహర్దశ పట్టిందని కామవరపుకోట తెదేపా సీనియర్ మద్దిపోటి నాగేశ్వర రావు అన్నారు. గురు వారం మండలంలోని రామన్నపాలెం ఎస్సీ కాలనీలో రు. 10

లక్షలతో నిర్మించే సీసీ రహదారికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి రహదారులపై దృష్టి పెట్టకపోవ డంతో అధ్వానంగా తయారయ్యాయని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు పురోగతిని సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జాలపర్తి రాంబాబు, మద్దిపోటి నాగలింగేశ్వరరావు, గోపాల్, బాబురావు, బితిన వెంకన్న బాబు,కే చంద్రకళ, వడ్లమూడి సత్యనారాయణ, సహదేవుడు, కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ విజేత గంగాధరరావుకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర-ఏలూరు: విజయవాడ ఫన్ టైం క్లబ్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగిన 9వ ఏపీ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో ఏలూరు నివాసి చిట్టెల గంగాధర రావు 70 ప్లస్ పురుషుల

విభాగంలో ఛాంపియన్ గెలవడం ద్వారా యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. ఇటీవల విజయవాడ ఫన్ టైం క్లబ్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగిన 9వ ఏపీ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో వెటరన్ విభాగంలో విజేతగా నిలిచిన గంగాధరరావు జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల విజయవాడలో జరిగిన 9వ రాష్ట్ర స్థాయి వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగిల్ విభాగంలో 70 కేటగిరీలో ట్రోఫీ లో పాల్గొనడంతో పాటు డిసెంబర్ 8 న విశాఖపట్నం రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్క్లేవ్లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలోను, డిసెంబర్ 1న విశాఖపట్నం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలో వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగిల్ విభాగంలో పాల్గొని విజేతగా నిలిచి పలువురు ప్రశంసలు అందుకోవడం జరిగిందని వెటరన్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు చిట్టెల గంగాధరరావు తెలిపారు.

డ్రైన్లు పూడికతీత

విశాలాంధ్ర - గణపవరం: రైతులకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ పూడిక తీత తీయడం వలన సాగునీరు అందుతుం దని



ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం గణపవరం మండలం వాకపల్లి గ్రామంలో మురుగు నీరు ప్రవహించే డ్రైన్ గత కొంత కాలంగా పూడుకుపోయి మురుగు నీరు బయటికి వెళ్లేందుకు సమస్య తలెత్తిన నేపథ్యంలో డ్రైన్ (మురుగు కాలువ) పూడిక తీతకు గ్రామ ఎన్డీఏ కూటమి నాయకుల ప్రత్యేక చొరవ చేపట్టారు. పూడిక తీత పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నందుకు ఎమ్మెల్యేకి కూటమి నాయకులకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణపవరం మండల జనసేన, టిడిపి, బిజెపి మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎం.సి.లను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - పెదపాడు: విద్యారంగంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, సంస్కరణల సాధన కోసం స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ(ఏస్ ఎం సి)లను బలోపేతం చెయ్యాలని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ కె. పంకజ్ కుమార్ అన్నారు. పెదపాడు జెడ్పి హైస్కూల్లో

బుధవారం ఎస్ఎంసి సభ్యులు, ప్రధానోపాధ్యాయు లకు ఎస్ఎంసి కమిటీల బాధ్యతలు, విధులపై మండల స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంకజ్‌కుమార్ మాట్లాడుతూ అకడమిక్, పరిపాలన వ్యవహారాలలో ఎస్ఎంసిల సహకారంతో జిల్లాలోని పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత హెచ్ఎంలపై ఉందన్నారు. ఎస్ఎంసి లతోపాటు ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వెయ్యాలన్నారు. బోధనను సామాజిక బాధ్యతగా తీసుకుని అక్షరాస్య తను పెంచాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యా యులు పరితపించాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సి ఎం ఓ టీ.రవీంద్ర, ఎంఈఓ లు దేవినేని రమణ, సబ్బితి. నరసింహమూర్తి, కేఆర్‌పి డి .మాణిక్యాలరావు, శరత్, పెదపాడు మండల పరిధిలోని పాఠశాల హెచ్ఎంలు, ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల శిక్షణ

విశాలాంధ్ర- భీమడోలు: మండల పరిధిలోని 44 ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్లకు, హెచ్ఎంలకు మండల స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమం భీమడోలు హైస్కూల్ ఆవరణలో గురు వారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు శ్రీనివాసరావు,

భాస్కర్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు వి.ఉపేంద్ర, షేక్ మస్తాన్, కే.భీమారావు, కమిటీ మెంబర్లు నుంచి ట్రైనర్లు కే.వెంకటేశ్వర్రావు, సిహెచ్ వెంకటేశ్వరరావు పాఠశాల యాజమాన్య కమిటీల విధులు, బాధ్యతలు, బాలల హక్కులు, పరిరక్షణ, సమావేశాల నిర్వహణ, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాల సామాజిక తనిఖీ, ప్రజలు భాగస్వామ్యం, సమ కాలీన సమస్యలు వాటి పరిష్కారాలు తదితర అంశాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో వెన్యూ కోఆర్డినేటర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కోర్సు డైరెక్టర్‌గా మండల విద్యాశాఖ అధికారి ఇ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రైతులు పొగాకుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు మొక్కజొన్న తదితర పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు పేర్కొన్నారు. మండలంలో మంగపతి దేవి పేట, బోడిగూడెం, గ్రామాలలో పొలం

పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో చెన్నకేశవులు మొక్కజొన్న, పొగాకు, పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. పొగాకు పంటలో కాండంకుళ్లు తెగులు, ఆకు మచ్చ తెగులు నివారణకు,(ట్రీకో గ్రామ విరిడి) సిలింద్ర జీవ నాసిని ఎకరానికి ఒక కేజీ చొప్పున నీళ్లలో కలిపి మొక్క మొదలులో పోయాలని సూచించారు. దిప్పకాయల పాడు పశు వైద్యాధికారి దివ్య శ్రీ పశువర్ధక శాఖలో ఉన్న పథకాల గురించి, గేదెల షెడ్ల నిర్మాణం గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలివ్వాలి-సిపిఐ

విశాలాంధ్ర- భీమవరం: భీమవరంలో ఇళ్లులేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి ఇళు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులతో సచివాల యాల వద్ద దరఖాస్తులు సమర్పిం

చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ ప్రక్కన నలభై ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు పెట్టాలి వెళ్లాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, వైకాపా పట్టణాల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో సెంటు బదులు రెండు సెంట్లు, గ్రామాల్లో ఇచ్చిన రెండు సెంట్లు బదులు మూడు సెంట్లు ఇవ్వాలని, గృహ నిర్మాణాలకు ఐదు లక్షలు ఇవ్వాలని చెల్లబోయిన డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో పాలకోడేరు సిపిఐ కార్యదర్శి ఎం.లక్ష్మీపతి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వై.వి.ఆనంద్, వేంద్ర సత్యనారాయణ, కళింగ వెంకటేశ్వరరావు, పాలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో చెరువుల అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-లింగపాలెం: సాగునీటి సంఘాల సహకారంతో ఏలూరు జిల్లాలోని చెరువులన్నింటినీ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మని నీటిపారుదలశాఖ ఎస్.ఇ దేవప్రకాష్ తెలిపారు. లింగపాలెం మండలంలోని చెరువుల అభివృద్ధితో పాటు జిల్లాలోని అన్ని చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు వివరించారు. ప్రతి చెరువు ఆయకట్టు పరిధిలో ఉన్న చివరి భూములకు నీరు అందితేనే చెరువుల వల్ల లాభం ఉంటుందని తెలిపారు.చెరువుల ఆక్రమణ లను పూర్తిగా తొలగించి, పూడికలు తీయిస్తే పూర్వ వైభవం వస్తుందని, చెరువులలో తగిన నీటి నిల్వ సామర్థ్యం ఉంటుందని అన్నారు. వీటిపై ఆయకట్టు రైతుల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. చెరువులను కాపాడుకో లేకపోతే భూగర్భ జలాలు తగ్గిపోయి మెట్ట ప్రాంతాలలో సాగునీటికే కాక తాగునీటి ఎద్దడి వస్తుందని దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి చెరువులను కాపాడుకోవడానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. గత కొన్ని ఏళ్లుగా చెరువులు నిర్లక్ష్యానికి గురవుతూ వస్తున్నాయని ఇకపై అలా జరగకుండా

ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎస్.ఇ వివరించారు. ఏలూరు జిల్లాలో 1,344 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉన్నాయని, వీటి ఆయకట్టు పరిధిలో లక్ష ఇరవై వేల ఎకరాల భూములు ఉన్నాయని తెలిపారు సాగునీటి సంఘాలు ఏర్పడిన తర్వాత చెరువుల అభివృద్ధి ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు సైతం చెరువులను కాపాడటంలో ప్రధాన పాత్ర వహించాలని కోరారు.

న్యాయ సేవా కార్యకర్తలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర -భీమవరం: పారా లీగల్ వలంటీర్లు మండల న్యాయ సేవా సంస్థకు, సామాన్య ప్రజలకు మధ్య వారధి లాంటివారని, లీగల్ వాలంటీర్లు చట్టాలపై అవగాహన చేసుకొని కక్షిదారులకు సేవలందించాలని జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి ఎం.ఎ.సోమశేఖర్ అన్నారు. మండల న్యాయ సేవా అధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లకు గురువారం శిక్షణా తరగతులు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సహాయం అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయా లని, న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని, ధనాపేక్ష లేకుండా పనిచేయాలని, విధుల్లో బాధ్యతారాహిత్యంగా పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు వాలంటీర్లకు అవగాహన కలిగించారు. ప్యానల్ న్యాయవాదులు బి.సురేష్

కుమార్, బి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.ర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సహాయం అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయాలని, న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు చట్టా లపై అవగాహన కల్పించాలని, ధనాపేక్ష లేకుండా పనిచేయాలని, విధుల్లో బాధ్యతారాహిత్యంగా పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు వాలంటీర్లకు అవగాహన కలిగించారు. ప్యానల్ న్యాయవాదులు బి.సురేష్ కుమార్, బి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : 2025 విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం మండల విస్తరణాధికారి ఏ.వి.సుబ్బరాయన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక పేదల కోసం నిరంతరం పోరాడుతున్నదని అన్నారు. 75 సంవత్సరాలుగా బడుగు, బలహీన

వర్గాల ఆశయాలకు అనుగుణంగా పత్రిక పనిచేయడం శుభపరిణామమని అన్నారు. విశాలాంధ్ర దినపత్రికలో అనునిత్యం సమాజానికి ఉపయోగపడే సమాచారం ప్రచురితమవుతుందన్నారు. తన చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్‌ని ఆవిష్కరణ చేయించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజ్ఞానాభివృద్ధికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

విశాలాంధ్ర-కాళ్ళ : విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న విజ్ఞానాన్ని బయటకు తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారి ఎ. రవీంద్ర అన్నారు. కోపల్లె ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమ సొంత ఆలోచనలతో ప్రయోగాలు చేస్తూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మండలంలో మొదటి స్థానం పొందిన వారు జిల్లా స్థాయికి అర్హత సాధిస్తారని తెలియజేశారు. అనంతరం జరిగిన వ్యక్తిగత పోటీలో విజేత లైన కోపల్లె, సీసలి, జువ్వలపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులను,గ్రూప్ కేటగిరిలో కాళ్ల బొండాడ, మాలవానితిప్ప విద్యార్థులను, టీచర్ కేటగిరీలో టి. బాల బాలాజీ, ఆర్.ధర్మరాజు, ఎన్.కళ్యాణిలను అభినందించారు. ప్రయోగాలు చేయడానికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల దేవి, సుబ్బరాజు, వెంకట్రాం, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో మహిళా సాధికారత కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర స్త్రీ నిధి బ్యాంక్ డైరెక్టర్ తోట కృపామణి అన్నారు. కృపామణిని జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శిగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఎన్నుకున్న

సందర్భంగా మహిళా గ్రూపులు గురువారం ఆమెను సన్మానించాయి. ఈ సందర్భంగా మండల సమాఖ్య భవనంలో జరిగిన కార్యక్రమంలో కృపామణి మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించటానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కొయ్యలగూడెం మండలం “ఎ “ గ్రేడ్ రావటానికి గ్రామ సంఘాలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం డిక్కీ , ఏలీప్ లాంటి సంస్థల భాగస్వామ్యంతో కార్యాచరణ అమలు చేయటానికి ఇప్పటికే ఎంపీఎంతో చర్చలు జరిపామన్నారు. ప్రతీ ఇంటిలో ఒక మహిళను వ్యాపార వేత్తగా చేయాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని మహిళలు అందిపుచ్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఉంటూ రాష్ట్ర స్థాయికి వెళ్ళిన కృపామణి ఆధ్వర్యంలో కొయ్యలగూడెం మండలం మరింత ముందుకు తీసుకు వెళ్ళటానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.సి.లు కృష్ణ, రీబ్కా, జ్యోతి సి.ఎ. లు సావిత్రి, రత్నకుమారి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు తాగు, సాగునీరందించాలి

ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర-ఉంగుటూరు : అన్ని గ్రామాల ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు, రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించవలసిన బాధ్యత అధికారులపై అధికారులపై ఉందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు.

గురువారం ఉంగుటూరు ఎమ్మెల్యే నియోజకవర్గ క్యాంపు కార్యాలయం వద్ద ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో ఇరిగేషన్, డ్రైన్ ఇరిగేషన్, రెవిన్యూ,వ్యవసాయ శాఖ ,నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులతో ఎమ్మెల్యే ధర్మరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ధర్మరాజు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తాగునీరు, సాగునీటి కాలువలు కాలుష్య నివారణ కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీరు సమస్యలు లేకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ఇరిగేషన్ డ్రైన్ ఇరిగేషన్ డిఈ, ఏఈలు వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ, నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రదర్శనలు

విశాలాంధ్ర - ఉండి : ఉండి మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనలు ప్రదర్శించారని మండల విద్యాశాఖ అధికారి జ్యోతి తెలిపారు. మండల పరిధిలో స్థానిక పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శ నను గురు వారం నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ వ్యక్తిగత ప్రదర్శనలో హ్యాపీ ఫైర్ ఫ్రీడమ్ హోమ్లో జడ్పీహెచ్ స్కూలుకు చెందిన పి. మానస ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించగా, గ్యాస్ అండ్ ఫైర్ డిటెక్టింగ్ అలారం వ్యక్తిగత ప్రదర్శనలో జడ్పీహెచ్ స్కూల్ ఎన్ ఆర్పి అగ్రహారానికి చెందిన పి. సురేఖ ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించిందన్నారు. గ్రూపు కేటగిరిలో జడ్పిపిహెచ్ మహదేవ పట్నం స్కూలుకు చెందిన వి. వైష్ణవ కుమార్, జె ఎన్ ఎస్ ఎన్ గణేష్ ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు

కావాలని మండల విద్యాశాఖాధి కారులు టి.రామ్మూర్తి, ఎస్. కళ్యాణి తెలిపారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఒక రోజు శిక్షణా తరగతులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కె కృష్ణా రావు, ఎన్ ఆనంద బాబు, టి. రామాంజిబాబు పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్తి (1వ పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల న్నారు. ఉత్తరకంచి గ్రామంలో పల్లె పండుగ పంచాయితీలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులతో కలిసి పరిశీలిం చారు. అంగన్వాడి కేంద్రాన్ని సంద ర్శించి చిన్నారితో ముచ్చటించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి దినం సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించా లని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రత్తిపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీ లించి, నూతన భవనానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ప్రత్తిపాడు మండలంలో పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రత్తిపాడు మండలానికి సంబంధించి వివిధ గ్రామాలను ఆనుకుని ఉన్న గిరిజన ఆవాసాలకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రధానంగా గోకవరం, లంపకలోవ నుంచి రౌతుపాలెం, వేములపాలెం, పెద్దిపాలెం నుంచి ఉత్తరకంచి ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎస్. స్వప్న, ప్రత్తిపాడు సీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ డి. సౌమ్య మైకెల్, ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం. సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్. కుమార్ బాబు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నం రాజు, పెద్దిపాలెం పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ యశస్వీ కొండేపూడి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తొలగింపు (1వ పేజీ తరువాయి)

సామర్థ్యంతో నిర్మించబడిందని, కానీ ఆక్రమణల కారణంగా 6 వేల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యానికి తగ్గిపోయిందన్నారు. దీని కారణంగా గత సంవత్సరం బుడమేరుకు వచ్చిన వరదలకు కొల్లేరు ప్రాంతం ముంపునకు గురై ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నార న్నారు. దీనికి ఉప్పుటేరు డ్రైన్ పై ఆక్రమణలను తొలగించడమే శాశ్వత పరిష్కార మని, ఈ దిశగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సమస్య, పేదలకు గృహ నిర్మాణం వంటి ప్రధాన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో ప్రధానంగా త్రాగునీరు, రోడ్లు, గృహనిర్మాణ సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఏలూరు ఆర్డీఓ అచ్చుత్ అంబరీష్, జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు, పంచాయతీరాజ్ ఎస్ఈ లు జాన్ మోషే, త్రినాధ్ బాబు, రమణమూర్తి, డ్వామా పీడీ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తీరనిలోటు (1వ పేజీ తరువాయి)

పనులు త్వరగా పూర్తి చేయాలని రైతుల కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టారన్నారు. 54 సంవత్సరాల వయసులో జమ్మి శ్రీనివాసరావు గుండెపోటుకు గురై మృతి చెందడం దురదృష్టకరమని, పార్టీ కోసమే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిన వ్యక్తి శ్రీనివాసరావు అని, వారి కుటుంబానికి సిపిఐ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ జమ్మి శ్రీనివాసరావు మన మధ్య లేకపోవడం సీపీఐకి తీరని లోటు అన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించే వారని తెలిపారు.రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వంపై జమ్మి శ్రీనివాసరావు అనేక పోరాటాలు చేసి, మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం జమ్మి శ్రీనివాసరావు సుదీర్ఘంగా పనిచేసిన వ్యక్తి అని తెలిపారు. పార్టీ కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసేవారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు మాట్లా డుతూ సీపీఐ రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపుమేరకు శ్రీనివాసరావు కౌలు రైతుల కార్డుల కోసం పోరాటం చేసి రైతులకు కార్డులు ఇప్పించడానికి కృషి చేశారని తెలిపారు. వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిశ రాము మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన వ్యక్తి శ్రీనివాసరావు అని కొనియాడారు. కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలైన కలెక్టరేట్, తహసీ ల్దారు కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహించేవారన్నారు. పోలవరం మండల కార్యదర్శి జె.వి. నరసింహారావు మాట్లాడుతూ జమ్మి శ్రీనివాసరావు అకాల మరణంతో కొయ్యలగూడెం మండలంలో సమస్యపై పోరాటం చేసే వారు లేరని ,జాతీయ కార్యదర్శి నారాయణతో కలిసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు కూడా వెళ్లి వచ్చారని తెలిపారు.కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మాట్లాడుతూ శ్రీనివాసరావు ఉద్యమాల కోసం సలహాలు తీసుకునే వారన్నారు. మంగపతి దేవి పేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తేలే శ్రీనివాస్ మాట్లాడుతూ మంగపతి దేవి పేట గ్రామంలో అనేకమందికి పోడు భూములు ఇప్పించి,వారికి పట్టాలు ప్రభుత్వం ద్వారా ఇప్పించడానికి శ్రీనివాసరావు ప్రధాన పాత్ర పోషించారన్నారు. సీపీఎం మండల కార్యదర్శి శుక్ల బోయిన రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం సత్తిరాజు, కొయ్యలగూడెం మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై శ్రీనివాసరావు చేసిన పోరాటాలు మరువలేమన్నారు. శ్రీనివాసరావు సేవలు పార్టీ కార్యకర్తలకు ఆదర్శం కావాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జె.వి.రమణ రాజు, బుట్టాయిగూడెం మండల నాయకులు చోడెం దుర్గ, కిషోర్, విశాలాంధ్ర రిపోర్టర్ రమేష్, ద్వారకాతిరుమల మండల కార్యదర్శి బాల యేసు,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు శ్యామల,జిల్లా మహిళా సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొండేటి బేబి, ఆర్గనైజింగ్ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి, ఇందిర,కొయ్యలగూడెం మండల మహిళా సమాఖ్య మహిళలు, సైదాని,లక్ష్మి, రేలా నరసింహారావు, గాంధీ,శ్రీనివాస్, చెక్ రెడ్డి సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులు రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు తెలిపారు. రాజుపోతేపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం

భూ సమస్యలు స్థానికంగా పరిష్కరించడం కోసం గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో దారి సమస్యలు, ల్యాండ్ ఎక్విజేషన్,ఆధార్ లింక్, మ్యుటేషన్ అడంగల్ కరెక్షన్లు వంటి పలు సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించబడు తుందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. తహశీల్దార్ సాయి బాబా మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో 600 వరకు భూ సమస్యల ఫిర్యాదులకు 225 సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రవంతి, సీనియర్ అసిస్టెంట్ హరిబాబు, వీఆర్వో ప్రసాద్, బొంతు సత్యనారాయణ, నల్లూరి శ్రీ రామమూర్తి, దావులూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నిర్మాణానికి కృషి చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నెక్కంటి సుబ్బా రావుకు ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి. ఆనంద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మీపతి నూతన సంవత్సర శుభా కాంక్షలు

తెలిపారు. నర్సాపురం క్రాంతి భవన్లో జరిగిన కార్యక్ర మంలో నెక్కంటి మాట్లాడుతూ సిపిఐ, ఏఐటియుసి, రైతు సంఘం, ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి పనిచేస్తూ కొత్త శాఖల నిర్మాణంపై దృష్టి సారించాలని అన్నారు.

హైస్కూల్కు కంప్యూటర్ వితరణ

విశాలాంధ్ర - నిడమర్రు: మండల కేంద్రమైన నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రూ.50 వేల విలువైన కంప్యూటర్ వితరణ జరిగిందని హైస్కూల్

హెచ్ఎం బి. రాజేశ్వరి తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థి,దాతలు వగ్వాల శ్రీనివాస్, నాని లు వారి తండ్రి వగ్వాల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఈ కంప్యూటర్ ను పాఠశాలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిడమర్రు ఎంఈఓలు శ్రీనివాసరావు, భాస్కర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా పూలమాలలతో, మెమెంటోలతో, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీనివాస్, అప్పారావు, రాంబాబు లక్ష్మీనారాయణ, చలపతి రవి శ్రీనివాస్, నరసింహారావు, కృష్ణ ప్రసాద్, గంగాధర్, పద్మావతి, లావణ్య పాల్గొన్నారు.

లారీ ఢీ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : లారీ ఢీకొట్టడంతో సైకిల్ పై వెళు తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దర్భగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల సోమిరెడ్డి (70) గురువారం జంగారెడ్డిగూడెం నుండి సైకిల్ పై కూరగాయలు తీసుకువస్తుండగా దర్భ గూడెం పాత పంచాయతీ కార్యాలయం వద్ద లారీ వెనక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జీలుగుమిల్లి ఎస్ఐ పి. నవీన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ,కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.

యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణ

విశాలాంధ్ర - గోపాలపురం : ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాఠశాలలకు విద్యార్థులకు వెన్నె ముక లాంటి వారిని కమ్యూనిటీ మొబలై జేషన్ ఆఫీసర్ శ్రీని వాసరావు అన్నారు. గురువారం మండలంలోని అన్ని పాఠశాలల యాజ మాన్య కమిటీ సభ్యులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ జి. శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎంసి సభ్యులు పాఠశాలల అభివృద్ధిలో సమర్థ వంతంగా వ్యవహరించాలని కోరారు. ఏ. మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా ర్థులు సమస్యలు వాటి పరిష్కారాలను గూర్చి వివరించారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు, విధులు, బాలల హక్కులు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాలల సామాజిక తనిఖీ, ప్రజల భాగస్వామ్యం, బడి బయట పిల్లలు, మనబడి-మన భవిష్యత్తు, డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజన పథకం, తదితర విషయాలను సభ్యులకు వివరిం చారు. ఏ ఎం ఓ డి. గౌరీ శంకరరావు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి, నిర్వహణ తీరును పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేసారు. ఉపాధ్యాయు లకు, ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యు లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం, పి. సుబ్రహ్మణ్యం, భవ్యశ్రీ, సి ఆర్ పి నాగరాజు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యా యులు, పాల్గొన్నారు

సమాజంలో ఐక్యతతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : రజక సంఘం సభ్యులు ఐక్యతతో సమా జంలో ముందుకు వెళ్లాలని ధర్మవరం గ్రామానికి చెందిన చింతపల్లి సతీష్ అన్నారు. గురువారం విజయవాడ గొల్లపూడి బీసీ భవనంలో రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి అధ్యక్షన రజక కార్పొరేషన్ డైరెక్టర్ గా చింతపల్లి సతీష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గెల్ల మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నాయకులు పాల్గొన్నారు

ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు : సీఐ

విశాలాంధ్ర - అల్ల వరం : అల్లవరం మండలం లో ప్రతీ గ్రామంలో జజ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయనున్నట్టు సిఐ ప్రశాంత్ కుమార్ తెలిపారు. పేరూరు వై జంక్షన్, కోడూరుపాడు, గుడ్డివానిచింత, దేవగుప్తం, మొగలమూరు, అల్లవరం, బెండమూర్లంక, కొమరగిరిపట్నం సెంటర్, ఓడలరేవు ప్రాం తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్థానికులతో మాట్లాడినట్టు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు తావుండదని సిఐ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై హరీష్ కుమార్, స్థానికులు, సభ్యులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మించండి

- అధికారులను వేడుకుంటున్న చీపురుగూడెం గ్రామప్రజలు

విశాలాంధ్ర - నల్లజర్ల : చీపురుగూడెం గ్రామ శివా రున ఆర్‌సిఎం గుడి ముం దు ఉన్న వీధి సిమెంట్ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. సిమెంట్ రోడ్డు మొత్తం బీటల్ వారి పోయి చిను కు పడితే రోడ్డు మొత్తం నీరుతో నిండిపోతుంది. ఆ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . అయితే ఆ రోడ్డుమీద మరలా వేయడానికి బేబీ చిప్స్ పోసీ అలానే వదిలేశారు. ఎన్నో రోజులుగా అలా ఉండటం వల్ల ఆ రోడ్డు మీద వాహనాలు ప్రయాణం చేస్తూ ఉంటే దాని మీద ఉన్న పొదరు దుమ్ము భీభత్సంగా లేచి పక్కన ఉన్న గృహాల్లోకి చేరుతుంది. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆ దుమ్ము మొత్తం ఇళ్లలోకి చేరి గృహపకరణాలు కూడా దుమ్ము మట్టితో పేరుగుపోయి ఇల్లంతా కూడా దుమ్ముతో నిండిపోయి కనబడుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని ప్రజానీకం అధికారులను వేడుకుంటున్నారు .

సాంప్రదాయ క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్యే మద్దిపాటి

విశాలాంధ్ర - గోపాలపురం : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సాంప్రదాయ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. గురువారం మండలములోని వేళ్ళ చింతలగూడెం గ్రామంలో ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ అధినేత గంటా మధు కృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ క్రీడల పోటీలను ఎమ్మెల్యే చేతుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉరుకు పరుగులతో కాలానికి అనుగుణంగా పరిగెడుతున్న యువత, వృత్తికి అంకితమై శారీరక శ్రమను కోల్పోతున్న యువత ప్రస్తుత కాలంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక రుగ్మతలను జయించవచ్చు అన్నారు. 16 జట్లు పాల్గొనే టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో విజేత జట్టుకు రూ. 1,50,000, ద్వితీయ స్థానంలో నిలిచే జట్టుకు రు 75,000 రూపాయలు మూడవ స్థానంలో నిలిచే జట్టుకు రూ 30,000 అందించనున్నట్లు తెలిపారు. స్థానిక సంక్రాంతి సంబరాల కమిటీ మరియు నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే టోర్నమెంట్ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేల చింతల గూడెం సంక్రాంతి సంబరాల కమిటీ నాయకులు కొర్లపాటి (శ్రీరామచంద్రమూర్తి (రాము), పిన్నమనేని బ్రహ్మానందం (చిన్నబాబు), ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ దండే కుమార్, సీఐ నాగేశ్వర్ నాయక్, తెదేపా నాయకులు యద్దనపూడి బ్రహ్మ రాజు, పసుమర్తి రతీష్, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ,ఆంద్రు అనిల్, వడ్లమూడి రమేష్ విల్లూరి రాంబాబు పరిమి జగదీష్ కాట్రగడ్డ సురేష్ జేష్ఠ శ్రీధర్, జేష్ఠ శ్రీనివాసరావు ఇరు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజలు అందజేసే అర్జీలను సకాలంలో పరిష్కరిం చాలని, అలాగే ఫిర్యాదులపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన అధికారు లను ఆదేశించారు. గురువారం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్)పై సమీక్షించారు. ముఖ్యంగా గ్రీవెన్స్ పోర్టల్‌ను అన్ని విభాగాల అధికారులు కచ్చితంగా పరిశీలించి, సమస్యలను పరిష్క రించాలని తెలిపారు. రెవెన్యూ, పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాల సమస్య లను ఆయా సెక్షన్ల ఉన్నతాధికారులు పరిష్కరించాలని సూచించారు. ఆన్ లైన్ యూజర్స్ కంప్లైంట్స్ ఎలా పరిష్కరిస్తున్నారనే అంశంపైనా కమిషనర్ భావన ఆరా తీశారు. ప్రతి రోజూ మూడు సార్లు గ్రీవెన్స్ పోర్టల్‌ను కచ్చితంగా చూసి, అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కోరారు. కాకినాడ నగర ప్రజలు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్‌లకు అందజేసే అర్జీలను సకాలంలో పరిష్కరించి ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. గ్రీవెన్స్ పోర్టల్‌లో ఉన్న సమస్యలను ప్రతి రోజూ పరిశీలించాల్సిన బాధ్యత ఆయా విభాగాధిపతులదేనన్నారు. గ్రీవెన్స్ పోర్టల్‌లో సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన అర్జీలను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కెటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు... భూవివాదాల పరిష్కార వేదికలు

విశాలాంధ్ర - కడియం : గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడ తాయని కడియం తహశీల్దార్ పోసిబాబు, కడియ పులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ అన్నారు. కడియం మండ లం కడియపు లంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సభలో రైతులను ఉద్దేశించి మాట్లా డుతూ రెవెన్యూ సదస్సులు భూ వివాదాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి ఎలాంటి రుసుమూ ఉండదని తెలిపారు. సమస్యల పరిష్కార మార్గం కోసం రెవెన్యూ సిబ్బంది అందు బాటులో ఉంటామని, ఎప్పుడైనా వచ్చి మీ అర్జీని తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. 33 రోజుల్లో భూ వివాదాలు కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీల పరిష్కారాన్ని రోజువారీగా పరిశీలన చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సమస్యలు పరిష్కార చర్యలు తీసుకున్నట్లు బాధితులకు తెలుగులోనే రసీదు, తిరుగు సమాధానం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఉపయో గపడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సదస్సులో పలువురు రైతులు ఫిర్యాదులను అందించారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ జి మహాలక్ష్మి, వీఆర్వోలు జ్యోతి, గంగరాజు, వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి సుస్మిత జోన్స్ పాల్గొన్నారు.

రీ సర్వే పునః ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని మిర్తిపాడు గ్రామ పంచాయితీ పరిధిలో గురువారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రీ సర్వే ప్రారంభించినట్లు తహ సిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. దీనిలో భాగంగా రీ సర్వే గ్రామ సభ అధికారులు, రైతులు సమక్షంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే ప్రాజెక్టు చేపట్టిందని అన్నారు. కావున రైతులు తమకు నిర్దేశించిన ప్రకారం తమ వద్ద ఉన్న దస్తావేజులతో సర్వే చేస్తున్న అధికారులను కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటీ మూర్తి, సర్పంచ్, కార్యదర్శి విజయ్ దుర్గ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, కడియపుసావరం గ్రామంలో ఉపాధిహామీ నిధులతో 110 మీటర్లు రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణానికి ఎనిమిది లక్షలు రూపాయల నిధులతో గురువారం శంకుస్థాపన చేసినట్లు కడియపు సావరం సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ తెలి పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వరగో గుల రుద్రయ్య, వరగోగుల సత్యనారాయణ, మాజీ ఎంపీ టీసీ రావిపాటి రామకృష్ణ, మాజీ గ్రామ సర్పంచ్ తుమ్మిద వరహాలు రాజు, మాజీ ఉప సర్పంచ్ వరగోగుల వెంకటే శ్వరరావు, చెక్కపల్లి పుల్లయ్య , సూరపురెడ్డి శ్రీను, బిజెపి నాయకులు ఆకుల శ్రీధర్, డిఐ రవి, జేఈ షేక్ ఖలీమా అష్రఫ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్, పంచా యతీ సెక్రటరీ స్పందన తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలి

విశాలాంధ్ర - కోరుకొండ : తమ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్రమంతా సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండల కేంద్రమైన కోరుకొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీనిలో భాగంగా కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రంలో వైసిపి నేతలు తో కలిసి లక్ష్మి నరసింహ స్వామి వారికి తలనీలాలు సమర్పించి మెట్ల మార్గం ద్వారా కొండపై ఉన్న స్వయంభ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జక్కంపూడి రాజా విలేకరులతో మాట్లాడుతూ స్వామివారి మీద నమ్మకంతో మరియు స్వామి వారి విశిష్టతను మరింత ఎక్కువమందికి చాటి చెప్పాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపడుతున్నామన్నారు. స్వామి వారి చల్లని ఆశీస్సులు,దీవెనలు అందరి మీద ఉండాలని ఈ ప్రాంత ప్రజలందరికి ఆయురారోగ్యాలు కలగ జేయాల న్నారు. నూతన సంవత్సరంలో రైతులకు మంచి దిగుబ డులు రావాలని మనస్ఫూర్తిగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముగిసిన 'ఏఐ టూల్స్' ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్స్

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఆదిత్య లెర్నింగ్ అకాడమీ (సెంటర్ ఫర్ టీచింగ్ అండ్ లెర్నింగ్)కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఏఐ టూల్స్' అనే ఆన్లైన్ సర్టిఫికేషన్ కోర్స్ విజయవంతంగా ముగిసింది. ఈ కోర్సులో జనరేటివ్ ఏఐ, టెక్స్ట్ బేస్డ్ ఏఐ, ఇమేజ్ ఏఐ, ఆడియో ఏఐ, డాలీ, నోట్బుక్ ఎల్ ఎమ్, లియోనార్డో ఏఐ, హగ్గింగ్ ఫేస్ వంటి ఆధునిక టూల్స్ పై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పరిశ్రమ నిపుణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా, డాక్టర్ డి నాగ తేజ్ , డాక్టర్ ఎం వెంకటేష్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. కోర్సు విజయవంతంగా కొనసాగడంలో, యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డా ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్, మరియు కోఆర్డినేటర్ డా ఐ వీరాంజనేయులు ప్రత్యేక పాత్ర పోషించారు.

విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో వివేకానంద విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - సామర్లకోట : బచ్చు మునిసిపల్ హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీ వివేకానంద పాఠశాల, సామర్లకోటకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ప్రదర్శనలో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించగా, ప్రతీ విభాగంలోనూ పాఠశాల గర్వించదగిన స్థాయిలో విజయం సాధించింది. టీచర్ విభాగంలో సిహెచ్ వికాష, సహాయ విద్యార్థిని వై రిషిక(6వ తరగతి) మరియు వ్యక్తిగత విద్యార్థి విభాగంలో విద్యార్థిని ఎ శరణ్య సాయి(7వ తరగతి), ఉపాధ్యాయిని ఎ శైలజ మొదటి స్థానం గెలుచుకుని, జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. గ్రూప్ ప్రదర్శన విభాగంలో విద్యార్థులు సిహెచ్ శ్రీజ(10వ తరగతి), ఎన్ సుదీప(10వ తరగతి), ఉపాధ్యాయుడు సిహెచ్ శ్రీనివాస రావు రెండవ స్థానం సాధించారు. మొత్తం ఐదు స్థానాల్లో మూడు స్థానాలను గెలుచుకోవడం ద్వారా శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తమ ప్రతిభను మళ్లీ నిరూపించుకున్నారు. జిల్లా స్థాయి ప్రదర్శనలో విజయవిహారం సాగించాలన్న ఆశతో పాఠశాల యాజమాన్యం చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర రావు, డైరెక్టర్ బిఎస్ సరోజినీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ శైలూష ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేసారు.

కరెంటు నిలిపివేత

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : మండలంలోని వెదురు మూడీ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అంగర 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో11కేవీ కపిలేశ్వరపురం (వీనా) ఫీడరు, 11కేవీ కాలేరు ఫీడరు లైనులపై చెట్టు కొమ్మలను తొలగిం చడం వలన ఆ ఫీడర్ల పరిధిలో గల కపిలేశ్వరపురం, వెదురుమూడి, పడ మర ఖండ్రిక, నల్లూరు, కాలేరు, సుభద్రాపురం, అచుతాపురం, వల్లమూరు, నీడసనమెట్ట, గ్రామాల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగును కనుక వినియోగ దారులు సహకరించవలసినదిగా రామచంద్రాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాలరావు తెలిపారు.

యానాం ప్రజా ఉత్సవాలపై సమీక్ష

విశాలాంధ్ర - యానాం : జనవరి 6 నుండి 8వ తేదీ వరకు జరిగే ప్రజా ఉత్సవాలు , పర్వుష్ప ప్రదర్శన కార్యక్రమాలలో పాల్గొనేందుకు పుదుచ్చేరి గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ఎమ్మెల్యేల అధికారులు యానాం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. యానాం పరిపాలనాధికారి మునిస్వామి కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావే శానికి ముఖ్య అతిథిగా పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు హాజరయ్యారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి, గవర్నర్ చేతుల మీదుగా చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను సిద్ధం చేయాలని అధికారులతో చర్చించారు. దీనికి సంబంధించిన అంశాలను ఢిల్లీ ప్రతినిధి మల్లాడి వివరించారు. సమావేశంలో ప్రజా పనుల శాఖ, మత్స్యశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖ, పశు వైద్య శాఖ, మున్సిపాలిటీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్ర క్రీడలను ప్రోత్సహించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత క్రీడలను నిర్వహిస్తుందని జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు అన్నారు. పోలీసు శాఖచే స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల వద్ద నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంత క్రీడలను ఆయన గురువారం పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొలుతగా జ్యోతి ప్రజ్వలన చేసి శాంతి కపోతాలను గాలిలోకి ఎగరవేశారు. ఈ సందర్భంగా నెహ్రు మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వ సూచనలతో ఇక్కడ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ పూర్ణిమ, సీఐ వైఆర్కె శ్రీనివాస్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, కిర్లంపూడి, జగ్గంపేట ఎంపీపీలు తోట రవి, అత్తులూరి నాగబాబు, ఉప్పలపాడు, రాజపూడి సర్పంచులు అడబాల రామాంజనేయులు, బుసాల విష్ణు టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, చదరం చంటి బాబు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్ఐలు రఘునాథ రావు, యు శివ నాగబాబు, సతీష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య కమిటీలకు మార్గదర్శకాలపై అవగాహన

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు హైస్కూల్ నందు గురువారం మండల పరిధిలోని 71 పాఠశాలల యాజమాన్య కమిటీలు మరియు ప్రధానోపాధ్యాయులకు (142) మందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. పాఠశాలలలో వారు చేయవలసిన మార్గదర్శకాలుపై మండల రిసోర్స్ పర్సన్ కె కళ్యాణ్ బాబు, ఎంవిఆర్ నాయుడు, సిహెచ్ ఏడుకొండలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమనకు జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ బివివి సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖాధికారులు ఎస్‌వివి ఎస్ లక్ష్మీ నారాయణ, ఎం వెంకన్నబాబు, స్టేట్ రిసోర్స్ పర్సన్ జి నాగ సత్య దేవిలు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సైన్స్‌పై పట్టు సాధించాలి

విశాలాంధ్ర - కొత్తపేట : విద్యార్థి దశలోనే విద్యార్థులు సైన్స్ పై పూర్తి పట్టు సాధించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల పాఠశాలల విద్యార్థులు రూపొందించిన పరికరాలను పరిశీలించిన ఆయన విద్యార్థులను పరిక రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవి ష్యత్తు ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, వీళ్ళ మారుతీ, మిద్దె ఆదినారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద పురస్కారాలకు ప్రముఖుల ఎంపిక

విశాలాంధ్ర - పెదపూడి : స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న ఆదర్శప్రాయులను స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకృష్ణ మిషన్ సభ్యులు యం దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం పెదపూడిలో దుర్గాప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ అనపర్తి శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అందించే జీవన సాఫల్య పురస్కారం-2025కు ఏపీ శాసనసభ ఉపసభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్, ఏపీ నీటిపారుదల శాఖ సలహాదారు, బ్యారేజీల నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు ఎంపిక చేసినట్లు తెలిపారు. వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు-2025కు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, గౌరీ సంప్రదాయకులు రాధా మనోహర్ దాస్ ప్రభుజీని ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. ఈనెల 23న అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్‌విఆర్ కన్వెన్షన్ హాల్లో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పురస్కార గ్రహీతలకు రూ.25 వేలు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించడం జరుగుతుందని దుర్గాప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు, సిబిఐ పూర్వపు ఉన్నతాధికారి, స్వామి వివేకానంద ఎక్సెన్స్ అవార్డు గ్రహీత వివి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని దుర్గాప్రసాద్ వివరించారు.

ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - పెదపూడి : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పాఠశాలల యజమాన్య కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఎంఈఓ-1 సత్యనారాయణ, ఈఓపిఆర్డి ఎం సత్యనారాయణ రెడ్డి నిర్వహిం చిన శిక్షణా కార్యక్రమంలో డిఆర్పీలుగా మునీశ్వరరావు, వీరభద్రం, గంగాభవాని వ్యవహరించగా ఉపాధ్యాయులు 56,ఎస్ఎంసిసభ్యులు 56 మంది పాల్గొన్నారు.

కలెక్టర్ షాన్ మోహన్‌ను కలిసిన మల్లాడి కృష్ణారావు

విశాలాంధ్ర - యానాం : ఈనెల ఆరో తేదీ నుండి జరగనున్న యానం ప్రజా ఉత్సవాలు సందర్భంగా మల్లాడి కృష్ణారావు కాకినాడ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఇరువురు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కొని పుష్పగుచ్ఛాలను అందించుకున్నారు. జనవరి 6 నుండి మూడు రోజులపాటు యానాంలో జరిగే ప్రజా ఉత్సవాలు, ఫల పుష్ప ప్రదర్శనలకు విచ్చేయాలని ఆహ్వాన పత్రికను కలెక్టర్ షాన్‌మోహన్‌కు మల్లాడి అందజేశారు. అనంతరం యానాంకు సంబంధించిన పందులంక సొసైటీ వివాదం, యానాంకు 5 ఎకరాల భూమి కేటాయించాల్సిన అంశాలపై చర్చించారు.

పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ

విశాలాంధ్ర - కరప : మండలంలోని 65 పాఠశాలలకు ఒకరోజు యాజమాన్య కమిటీ శిక్షణను అందించడం జరిగిందని ఎంఈఓ కెబి కృష్ణవేణి ఎంఈఓ 2 పి సత్యనారాయణ తెలిపారు. రిసోర్స్ పర్సన్స్‌గా రామ్మోహన్, దేగల లక్ష్మి, రామకృష్ణలు వ్యవహరించగా యాజమాన్య కమిటీ నుంచి, మంగాదేవి, దివ్యభాను ఈ శిక్షణా కార్యక్రమాన్ని తీసుకొనగా వీరు తిరిగి 65 పాఠశాలల్లో మిగిలిన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమానికి 130మంది హాజరయ్యారని ఆమె పేర్కొన్నారు.

చాగంటి కుటుంబానికి కన్నబాబు పరామర్శ



విశాలాంధ్ర - కరప : మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు చాగంటి సూరిబాబు కుటుంబాన్ని గురువారం పరామర్శించారు.సూరిబాబు తల్లి మృతి పట్ల కన్నబాబు అతని తండ్రి కురసాల సత్యనారాయణ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాదే లోహిదాస్, కమెడీ మంగాదేవి శంకర్, చింత బుజ్జి, చింత ఈశ్వరరావు, నక్క సత్తిబాబు, గంధం పెదబాబు, రాఘవ, పి సూరిబాబు నాయకులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభ ఆవిష్కృతం

విశాలాంధ్ర - ఆలమూరు : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ, వైజ్ఞానిక ప్రదర్శనలతో ఆవిష్కృతమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆలమూరులో డా బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో మండల విద్యార్థుల చేత ఏర్పాటు చేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన పరిశీలించారు. మానవ ప్రగతికి సైన్స్ ఎంతో దోహదం చేస్తుందని, అందరూ శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ పి రాంబాబు, ఎంపీడీవో రాజు, ఎంఈఓ 1 బామిడిపాటి అప్పాజీ, ఎంఈఓ 2 పి సుబ్బరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ ఎన్ సురేష్ రెడ్డి, బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వి లక్ష్మణరావు, నోడల్ అధికారి జి సీతారామ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - రావులపాలెం : మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రభుత్వ పాఠశాలల ప్రదర్శనలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల రావులపాలెంలో ప్రైవేట్ యాజమాన్య పాఠశాల ప్రదర్శనలు జిల్లా పరిషత్ బాలురున్నత పాఠశాల రావులపాలెంలో నిర్వహించబడ్డాయి. ఈ ప్రదర్శనలో మొత్తం 22 పాఠశాలలు పాల్గొని సైన్సు ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను స్థానిక జడ్పిటిసి సభ్యులు కుడిపూడి శ్రీనివాసరావు, స్థానిక పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు నందం వీర వెంకట సత్యనారాయణ , కోట సోమేశ్ మండల రెవెన్యూ అధికారి ముక్తేశ్వరావు, మండల పరిషత్ అధికారి మహేశ్వర రావు చేతుల మీదుగా ప్రదర్శనలు ప్రారంభించబడినవి ఈ ప్రదర్శనలో ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థి విభాగం నుండి ఎన్ నిఖిల్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊబలంక ప్రథమ స్థానం. విద్యార్థి గ్రూపు విభాగం నుండి ఏ దుర్గా సాయి, ఏ నోబిదర్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల, ఊబలంక ద్వితీయ స్థానం. ఉపాధ్యాయ విభాగం నుండి టి స్వామి నాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లి ప్రథమ శ్రేణి గెలుపొందినారు. ప్రైవేటు యాజమాన్యం నుండి విద్యార్థి విభాగంలో ఏ ఉమా కార్తీక్, ఎస్‌విజి ఊబలంక ప్రథమ శ్రేణి. విద్యార్థి గ్రూపు విభాగం నుండి ఎస్ ఈశ్వరి మరియు ఎస్ సంజన, ప్రగతి స్కూల్ రావులపాలెం ప్రథమ స్థానం. ఉపాధ్యాయ విభాగం నుండి బి హేమ దుర్గాదేవి, ఎస్‌విజి స్కూల్ ఊబలంక ప్రథమ శ్రేణి గెలుపొందినారు. ఈ సైన్స్ ప్రదర్శనలకు న్యాయ నిర్ణయతలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రావులపాలెం లెక్చరర్లు విశ్వ కనకం మరియు బి నారాయణరావు వ్యవహరించారు. సైన్స్ ప్రదర్శనలో గెలుపొందిన వారికి ఎస్సై చంటి, ఏఎల్ఎస్సి కోఆర్డినేటర్ రమేష్ బాబు మండల విద్యాశాఖ అధికారులు ఆర్ నా కుమార్, బి శ్రీనివాస రాజు చేతులు మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్, పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఆర్సి సిబ్బంది ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కొమరాడలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎమ్మార్వో శరణ్య అన్నారు. కొమరాడలో సర్పంచి వలవల సత్యవేణి సత్యమూర్తి అధ్యక్షతన గురువారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలువురు రైతులు భూ సమస్యలపై ఆర్జీలు సమర్పించారు. ముందుగా సదస్సు ఉద్దేశాన్ని వివరిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇబ్రహీం, పంచాయితీ కార్యదర్శి మురళి, వీఆర్వో , సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అల్లవరం : అమలాపురం నియోజకవర్గంలో గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. బోడసకుర్రు గ్రామ పంచాయతీ భవనం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యతన ప్రారంభోత్సవం చేసారు. అల్లవరం మండలంలో అల్లవరం, గోడిలంక, బెండమూరులంక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని దేవగుప్తం ఫరిధిలో డి రావులపాలెం, గుండెపూడి సామంతకుర్రు, ఎస్ పల్లిపాలెం, యెంట్రకొన గ్రామాలకు హాస్పిటల్ లేదని ఇంతక ముందు దగ్గరలో మూడు హాస్పిటల్‌లు ఏర్పాటు చేసారని ఇప్పుడు దేవగుప్తంలో ఒక హాస్పిటల్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. బోడసకుర్రు గ్రామంలో నిరూపయోగంగా ఉన్నా హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, డ్రైనేజి సమస్య, స్మశాన వాటికకు నిధులు కేటాయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఆనందరావు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 10 వేల కోట్లు అప్పులు చేసి 5 వేల కోట్లు పథకాలు పేరుతో పంపిణి చేసారు. మిగిలిన 5 వేల కోట్లు ఏమి చేసారో లెక్కలు లేవని ఆనందరావు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలులో ఒకటి పెన్షన్ అందించడం జరిగిందని అన్నారు. రెండు గ్యాస్ రాయితీ పై ఇస్తున్నామని అన్నారు. మూడు సంక్రాతి పండగకు ఉచిత బస్ సౌకర్యం అమలుచేయడం జరుగుతుందని అన్నారు. మిగిలిన పథకాలు కూడా త్వరలో అమలులో చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఎంపీపీ ఇళ్ల శేషారావు, గుణిశెట్టి రోహిని కుమార్, దెందుకూరి సత్తిబాబు రాజు, దాట్ల గోపి రాజు, గుర్రం శ్రీను చింతా శ్రీను, భవాని, బొర్రా ఈశ్వరరావు, ముత్యాల బాబీ, యాళ్ల దొరబాబు, డిఈ రాజమోహన్, రమణ బాబు, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ పోటీలు సృజనాత్మకతకు దోహదం

విశాలాంధ్ర - మామిడికుదురు : విద్యార్థులు తమలో దాగివున్న సృజనాత్మకతను పెంపొందించు కునెందుకు సైన్స్ ఫైయిర్ పోటీలు దోహదపడతాయని ఎంఈఓ లక్ష్మీనారాయణ అభిలాషించారు. ఈదరాడ హైస్కూల్‌లో హెచ్ఎం జి సాయి బాబు నోడల్ అధికారి ఆధ్వర్యంలో గురువారం మండల సాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మండల పరిధిలో 13 ప్రభుత్వ పాఠశాలలు, 9 ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ నమూనా ప్రదర్శనలు ప్రదర్శించారు వ్యక్తిగత విభాగంలో వైఎస్‌పి ముఖేష్ (ఈదరాడ), బి పద్మావతి దీప్తి స్కూల్ (నగరం), సామూహిక ప్రదర్శనందు లూటుకుర్రు హైస్కూలు, మామిడి కుదురు దీప్తి హైస్కూల్ నమూనాలు, ఉపాధ్యాయ విభాగములో మొగల్ కుదురు హైస్కూల్ ప్రథమ స్థానం నందునిలిచి జిల్లా సాయి పోటీల ప్రదర్శనలకు ఈ నమూనాలు ఎంపిక కాబడ్డాయని మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ, వెంకన్నబాబులు తెలిపారు. వీరు తమ నమూనాలను ఈ నెల నాలుగున పి గన్నవరం హైస్కూల్‌లో నిర్వహించే జిల్లా సాయి సైన్స్ పెయిర్ కార్యక్రమంలో తమ నమూనాలను ప్రదర్శించాలన్నారు ఈ కార్యక్రమంలో ఈదరాడ సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి రమేష్ బాబు, కొమరాడ సర్పంచ్ వలవల సత్యవేణి సత్యమూర్తి వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

దోపిడీకి కేరాఫ్ అడ్రస్ 'రాజానగరం'

విశాలాంధ్ర - సీతానగరం/రాజానగరం : రాజానగరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పాలనలో అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్ గా ఎక్కడ చూసిన స్పష్టంగా కనబడుతుందనీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలం లోనీ కోరుకొండ గ్రామంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో రాజానగరం నియోజకవర్గం దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని దుయ్యబట్టారు. నియోజకవర్గ అభివృద్ధికోసం గత వైసిపి పాలనలో అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి కోట్లాది రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అందులో కొన్ని పనులు పూర్తయితే మరికొన్ని పనులు టెండర్ల పిలిచి మొదలు పెట్టగా, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమిప్రభుత్వం ఏడు నెలల కాలంలో వాటికి సంబంధించిన పనుల విషయంలో అంగుళం కూడా ముందుకు సాగలేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన రాజానగరం నియోజకవర్గాన్ని అరాచక పాలనతో కలుషి తం చేస్తున్నారని భూపాలపట్నం గ్రామంలో డ్రగ్స్ కలకలం,అదే విధంగా బూరుగుపూడి గ్రామంలో రేవు పార్టీలను జిల్లాలో ఎక్కడా చూడలేదని అవేదన వ్యక్తం చేశారు.అనకాపల్లి గ్రామంలో భారీగా దొరికిన గం జాయి కేసుకు సంబంధించిన మూలాలు మన ప్రాంతానికి సంబంధించిన ఎమ్మెల్యే అనుచరులు ఉండడంతో నియోజకవర్గ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆరోపించారు.ఇసుక,మట్టి,బ్రాందీ షాపులు,అలాగే వి ఆర్వో దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు అన్ని రకాల ఉద్యోగస్తుల బదిలీలు, పోస్టింగులకు పూర్తిగా దోపిడీయే ఎజెండాగా పాలనా సాగుతోందని ఆయన విమర్శించారు. ఇక వ్యవసాయానికి వైసీపీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటే కూటమి ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందని జక్కంపూడి రాజా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతుల ఫిర్యాదుపై స్పందించిన అధికారులు

విశాలాంధ్ర - పిఠాపురం : రైతుల పిర్యాదుతో మండలంలోని భోగాపురం, రాపర్తి గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్ నీటి పారుదల సమస్యలపై స్పందించి పర్యటించి రైతులతో చర్చలు జరిపారు. రాపర్తి చెరువు నుండి భోగాపురం పంట పొలాలకు నీరు సక్రమంగా అందకపోవడాన్ని రైతులు అధికారులకు చెప్పి కాలవలు శుభ్రం చేసి సకాలంలో నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

నేడు మామిడాడ సబ్-స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పెదపూడి : మండల పరిధిలోని జి మామిడాడ 33/11కేవీ సబ్-స్టేషన్లో పవర్ ట్రాన్స ఫార్మర్ మార్పు చేయుచున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు కాకినాడ విద్యుత్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్ ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జి మామిడాడ, పైన, రాజుపాలెం, గంగ్రేడు, వేంద్ర గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయము ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు, ఈ అసౌకైర్యమును గమనించి డిపార్ట్ మెంట్ వారికి సహకరించాలని ఆయన కోరారు.

నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో నాటు చాలా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన జాన లక్ష్మి అదే గ్రామానికి చెందిన మారిశెట్టి ఏసురత్నం నాటు సారా విక్రయిస్తుండగా దాడి చేసి వీరి వద్ద నుంచి 20 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి ఆలమూరు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. దాడిలో ఎస్సై రాంబాబుతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీకి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేబ్రోలులోని గొల్లప్రోలు మండలంలోని 41 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాకినాడ ఉప విద్యాశాఖధికారి నాయుడు వెంకటేశ్వర రావు విచ్చేసి పాఠశాలల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతో ముడి పడి ఉందని తెలిపారు. సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబైలిజషన్ అధికారి చామంతి నాగేశ్వరావు శిక్షణా తరగతులని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ హక్కులు, విధులు, భాద్యతలు గురించి కోర్స్ డైరెక్టర్, మండల విద్యాశాఖధికారి వెంకట శివ ప్రసాద్ వివరించారు. పర్యావరణ పరిరక్షణ, బడిబయట బాలలు, భోజనం పథకం, టాయిలెట్ నిర్వహణ నిధి-విధులు, భాద్యతలు, పాఠశాలలకు సంబంధించిన లింగ వివక్షత అంశాల పై రిసోర్స్ పర్సన్స్ వై శ్రీనివాసరావు, కెఎస్ఆర్ మూర్తి, శ్రీకాంతి అవగాహన కల్పించారు.

దళిత సంఘాలకు అండగా సీపీఐ

విశాలాంధ్ర- ముసునూరు : రాజ్యాంగ రూపకల్పనకు కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి తమ సిద్ధాంతాలను అమలు పరిచేలా ఉన్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రం ముసునూరులోని హరిజనవాడ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు స్థానిక దళిత సం ఘాల నేతలు కార్యకర్తలతో కలిసి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఐ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ ఆనాడు మనం బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొంది స్వాతంత్ర్యం సాధించుకున్న తరువాత సర్వ సత్తాక దేశంగా ప్రకటించుకుంటూ మన దేశాన్ని మనం పరిపాలించుకోవడానికి అవసం మైన రాజ్యాంగ రూపకల్పనకు అంబేద్కర్‌ను ఎన్నుకున్నా మని అన్నారు. ప్రపంచంలో ఇద్దరే ఇద్దరు లండన్ లోని బ్రిటీష్ లైబ్రరీ మొత్తాన్ని చదివారన్నారు. వారిలో ఒకరు కారల్ మార్క్స్ కాగా మరొకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నిమ్మ గడ్డ నరసింహ మాట్లాడుతూ దళిత సంఘాలకు అన్యాయం చేసే చర్యలకు పాల్పడితే భారత కమ్యూ నిస్టుపార్టీ వారికి ఎల్లప్పుడు అండగా ఉండి పోరాడు తుందని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు చెంగల వెంకటేశ్వ రరావు, కోనేరు సురేష్, చంద్ర బెనర్జీ, పవనకుమార్, సుబ్బారావు, బుడుపుల శిఖమణి, ప్రకాష్, దానియేలు, యోబు, కొండా వీరాస్వామి,బుడుపుల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు?

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది. ఇక్కడ ఉన్న దస్తావేజు లేఖర్లు చాలా ఏళ్లుగా కొవ్వూరులోనే తిష్ట వేశారు. . దీంతో వారు సిండికేట్‌గా మారి కొత్త సబ్ రిజిస్ట్రార్ ఎవరు వచ్చినా తమ కను సన్నల్లో నడుచుకోవాలని ఆదేశిస్తుంటారు. అయితే వచ్చిన సబ్ రిజిస్ట్రార్ వారి మాటలు విని ముందుకు పోతే ఆయన పదవి సురక్షితం, ఆయనకు వచ్చే మామూళ్ళు పువ్వుల్లో పెట్టి ఇస్తుంటారని ప్రచారం జరుగుతుంది దీనికి ఉదాహరణగా ఇటీవల కాలంలో కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డు రూమ్ లోని పుస్తకాలలో వివాస్పద పేపర్లను చించి వేయడంతో ఒక్కసారిగా కొవ్వూరులో అలజడి మొదలైంది. దీంతో అప్పటి జిల్లా రిజిస్ట్రార్ విజయలక్ష్మి కొవ్వూరు చేరుకుని రికార్డు రూములోని అన్ని అంశాలను పరిశీలించి కొన్ని రికార్డులలో కాగితాలను చింపివేయటం గుర్తించారు. దీంతో ఆమె కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడమే కాకుండా అప్పటివరకు ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని సిబ్బందిని పూర్తిగా వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ కార్యాలయాన్ని ప్రక్షాళన చేశారు. దీంతో అప్పటికే నిజాయితీ అధికారిగా పేరున్న విజయలక్ష్మి కి మరింత పేరు లభించింది. చక్రం తిప్పుతున్న రిటైర్డ్ ఉద్యోగి.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే పదవీ విరమణ చేసిన ఒక వ్యక్తి కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రోజు వచ్చి అతని తెలివితేటలతో సబ్ రిజిస్ట్రార్ మిగిలిన సిబ్బంది ఎలా డబ్బులు తీసుకోవాలో నేర్పుతుంటారు. ఇప్పటికైనా రిజిస్ట్రార్ కార్యాలయం డిస్ట్రిక్ట్ అధికారి రెడ్డి సత్యనారాయణ ఈ విషయం గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ చేయించుకునే పార్టీలు కోరుతున్నాయి.

అఘాయిత్యాల నివారణ లక్ష్యంతో పర్యవేక్షణా, చట్టాల అమలు

డివిఎంసి సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహా కిషోర్, సభ్యులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పౌర హక్కుల పరిరక్షణ చట్టం, షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలు (అత్యాచారాల నిరోధకం చట్టం అట్టడుగు వర్గాలపై వివక్ష , దౌర్జన్యాలను తొల గించే లక్ష్యంతో పర్యవేక్షణా, చట్టాల అమలు ఉండా లని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక సంక్షేమ శాఖ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం కల్కర్ అధ్యక్షతన నిర్వహించాగా, జిల్లా ఎస్పి డి నరసింహా కిషోర్, డి ఆర్వో సీతారామ మూర్తి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభా రాణి, కమిటీ సభ్యులు తాటికొండ బాలు, ఆరుగొలను చిన్న రాజు, రాచర్ల జాకబ్, ఆర్డీవోలు, అదనపు ఎస్పి డిస్పిలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఎస్సి ఎస్టీ అట్రా సిటీ కేసుల వాటికీ చెంది ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసిన వాటికీ 48 గంటల్లో పరిహారం అందజేయాల్సి ఉంటుందన్నారు. అఘాయిత్యాల నివారణ కోసం అనువదించబడిన చట్టం లో కొత్తగా నిర్దేశిం చిన మార్గదర్శకాలు, వాటి అమలు చేస్తున్న తీరు పై సమీక్షించడం జరిగింద న్నారు. జిల్లాలో నమోదు అయిన కేసులు వివరాలు, నివేదికలు, చెల్లింపుల స్థాయి, ఎంత మొత్తం విడుదల చెయ్యడం పై సమగ్ర వివరాలు కమిటీ సమావేశం స్టేజ్ వారీగా సమర్పించాలని స్పష్టం చేశారు. కుల ధృవీకరణ పత్రాల అర్జీలు పరిష్కారం కోసం ఎక్కువ సమయం తీసుకోవడం పై ఆర్డీవో లని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జారీచేసిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (దౌర్జన్యాల నిరోధక) (సవరణ) రూల్స్, 2016 వెలుగులో, సవరించిన నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఆదేశించారు. అట్రాసిటీ బాధితులకు ఉపశమన మొత్తం రూ. 85,000 నుంచి రూ.8,25, 000 వరకు నేరాల స్వభావాన్ని బట్టి . సవరించబడిన పరిహారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ నరసింహా కిషోర్ మాట్ల డుతూ, ఎస్సి ల అట్రాసిటీ కేసుల దర్యాప్తు, పరిష్కారం కోసం ఖచ్చితంగా ప్రతి నెల చివరి శనివారం మండల స్థాయి కమిటీ పౌర హక్కుల పై సమా వేశం నిర్వహించాలన్నారు. వాటికీ సంబంధించి ముందస్తుగా తహసిల్దార్ షెడ్యూల్ నిర్ణయించి వాటిని స్టేషను హౌస్ అధికారికి సమాచారం అందించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సమగ్ర వివరాలు రూపొందించు కోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పి ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, డీఎస్పిలు, ఇన్చార్జి డిపివో నాగాలత, ఐసిడిఎస్ అధికారి కె విజయకుమారి, సంక్షేమ శాఖ అధికారులు కే ఎన్ జ్యోతి, బి..శశాంక, వై శ్రీనివాస్ , ఎన్‌విఐఎన్ మూర్తి పాల్గొన్నారు.

ఎంపీ హరీష్‌కు జర్నలిస్టుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధుర్‌కి గురువారం సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు. అమలా పురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ అధ్యక్షతన ఎంపి కార్యాలయానికి వెళ్లిన జర్నలిస్టులు ఎంపీ హరీష్‌కి పూలమాలలు వేసి శుభా కాంక్షలు తెలిపారు. తనకు లభించిన ఘనమైన సత్కారానికి ఎంపి హరీష్ మధుర్ కృతజ్ఞతలు తెలిపారు. దడాల త్రిమూర్తులు, పండు బాబు, నిముష కవి పెయ్యాల వెంకటేశ్వర రావు, సూరిబాబు, కడలి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఏలూరు: సదరం సర్టిఫికెట్ల జారీపై వైద్య బృందాల పరిశీలన కోసం సూక్ష్మ ప్రణాళిక, రూట్‌మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి కె.కన్నబాబు, సెర్ఫ్ సిఇఓ వీరపాండ్యన్ సదరం సర్టిఫికెట్ల పంపిణీపై రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ వారితోపాటు డిఆర్డిఎ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఎం హెచ్ఓ డా. మాలిని, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్, నగరపాలకసంస్థ కమిషనరు భానుప్రతాప్, డిపివో కె. అనురాధ, డిఐఓ డాక్టర్ నాగేశ్వరరావు, జిజిహెచ్ఎస్ సూపరింటెండెంట్ ఎంఎస్ రాజు హాజరయ్యారు. దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు, సెర్ఫ్ సీఈవో వీర పాండ్యన్ తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణబాబు తెలిపారు. కలెక్టర్ సంబంధిత అధికారు లను ఉద్దేశించి మాట్లాడుతూ ఈసర్టిఫికెట్ల పరిశీలనకు రూపొందించిన మార్గదర్శకాలను అధికారులు క్షుణ్ణంగా తెలుసుకొని విజయవంతం చేసేందుకు పలు సూచనలు చేశారు.

దొంగ నోట్ల మార్పిడి ముఠా అరెస్టు

రూ.15 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : జిల్లాలో దొంగ నోట్లు చాలామణి చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.15 లక్షల నకిలీ నోట్లను ద్వారక తిరుమల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి గురువారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి ఎన్. సూర్య చంద్రరావుతో కలిసి ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ వివరాలు వెల్లడించారు. జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం తూర్ల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోడూరి రవితేజ ప్రస్తుతం జంగారెడ్డి గూడెంలో నివాసం ఉంటూ కొంత మందితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి దొంగనోట్లను మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడు. ఈ క్రమంలో కోడూరి రవితేజ ద్వారకా తిరుమలలో రోడ్డు ప్రక్కనే హొటల్ నడుపుకుంటూ జీవిస్తున్న కొల్లి సుబ్రహ్మణ్యం ఏ సుభాష్ అనే వ్యక్తికి రూ.2.50 లక్షల నగదు ఇస్తే రూ.15 లక్షల నకిలీ డబ్బులు ఇస్తానని ప్రలోభపెట్టాడు. ఇందులో భాగంగానే తన ముఠాలోని జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన షేక్ నాగూర్ మీరావలి, వీరంకి రాజేష్ అనే వ్యక్తులతో ద్వారకా తిరుమలకు నకిలీ నోట్లను పంపి సుభాష్ అనే వ్యక్తికి అందజేసి అతని వద్ద ఉన్న రూ.2.50 లక్షలు అసలు కరెన్సీ నోట్లను తీసుకురమ్మని చెప్పాడు. దీంతో సమాచారం అందుకున్న ద్వారకా తిరుమల పోలీసులు ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుజె.విల్సన్ పర్యవేక్షణలో ద్వారకాతిరుమల ఎస్ఐ టి.సుదీర్ తన సిబ్బందితో కలసి ద్వారకా తిరుమలలోని యాదవ కళ్యాణ మండపం వద్ద నకిలీ కరెన్సీ నోట్లను మార్చుకుంటున్న షేక్ నాగూర్ మీరావలి, వీరంకి రాజేష్, కొల్లి సుబ్రహ్మణ్యం ఏ సుభాష్ అనే వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 15 లక్షలు నకిలీ నోట్లు, రెండున్నర లక్షల నిజమైన కరెన్సీ, ఒకటి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ కరెన్సీ వ్యవహారంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను అరెస్ట్ చేసిన భీమడోలు సిఐ విల్సన్, ద్వారక తిరుమల ఎస్సై సుధీర్, సిబ్బంది మురళి, శ్రీను, జయప్రకాష్ లను ఎస్పీ కిషోర్ అభినందించారు.

-సాంకేతిక పరిజ్ఞానంతో చోరీ సొత్తు రికవరీ :

ద్విచక్ర వాహనంలో పెట్టిన సొమ్ము చోరీకి గురి కావడంతో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పూర్తిస్థాయిలో రికవరీ చేసి బాధితుడికి అందజేసినందుకు భీమడోలు పోలీసులను ఎస్పీ శివ కిషోర్ అభినందించారు. ద్వారకాతిరుమల మండలం, ఎం.నాగులపల్లి గ్రామానికి చెందిన నందమూరి సత్యనారాయణ సుబ్బయ్య 2024 సంవత్సరం నవంబర్ 25వ తేదీన భీమడోలు గ్రామంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో ఉన్న యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకులో రూ.2.50 లక్షలు విత్ డ్రా చేసుకుని ఆ నగదుని స్కూటీ డిక్కీలో పెట్టి భీమడోలు జంక్షన్లో ఉన్న గోకుల్ ఫాన్సీ షాప్ దగ్గర అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకుని అంబరుపేట గ్రామం వెళ్ళి స్కూటీ డిక్కీ తెరిచి చూసుకుని నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో సుబ్బయ్య వెంటనే భీమడోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై వై. సుధాకర్ భీమడోలు సిఐ యూజే.విల్సన్ ఆధ్వర్యంలో దర్యాప్తు ఆరంభించి గుండుగోలు గ్రామంలో సొప్ప రాము అనే ముద్దాయిని అతని ఇంటి వద్ద అరెస్టు చేసి రూ.2.50 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకుని న్యాయస్థానం ఆదేశాల ప్రకారం బాధితుడికి గురువారం ఎస్పీ చేతుల మీదుగా నగదును అందజేశారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: బుట్టాయిగూడెం మండలంలోని పాలకుంట గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ఇన్‌చార్జి పివో పి.ధాత్రిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు అంతా ఉన్నతస్థాయికి చేరుకోవాలనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యాప్రమాణాలపై విద్యార్థినులతో మాట్లాడారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఆదిశగా చదువుపై పూర్తిశ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల వసతిగృహ ఆవరణను పరిశీలించారు.

జిల్లా రిసోర్స్ పర్సన్ల (డిఆర్‌పిఎస్)

ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం

– డీఆర్డీఏ పీడీఆర్. విజయరాజు....

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడాప్, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఇ) పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్లు (డిఆర్ పిఎస్) ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రెడిట్ లింక్ట్ సబ్సిడీ ఐప్రోగ్రామ్ గా చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగాపెట్టుకుందని తెలిపారు. ఎంపికైనా అభ్యర్థులు పిఎంఎఫ్ఎంఇ పథకం, నోడల్ ఏజెన్సీ అయిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ పై ప్రాసెసింగ్ సొసైటీ(ఏపిఏఫ్ పిఎస్) ద్వారా డీఆర్‌పిఎస్‌గా నియమించబడతారన్నారు. డిఆర్‌పిఎస్ ఇన్సెంటివ్ ఆధారంగా మాత్రమే నియమించబడతారని, స్థిరమైన నెలవారీ వేతనం ఉండదన్నారు. ప్రతి మండలానికి ఒక డిఆర్ పి రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. నియమించబడిన డిఆర్‌పిఎస్ తగిన పారిశ్రామికవేత్తలను గుర్తించడం, పిఎంఎఫ్ఎంఇ పథకం వివరించడం, హెచ్ బిఎస్ ఆహార ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజ్ ఆలోచనలను సూచించడం, డీటెల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డిపిఆర్ఎస్) తయారు చేయడం, బ్యాంకులతో సమన్వయం చేసి రుణాలను పొందడం, యూనిట్ స్థాపన,ఎఫ్ ఎస్ఎస్ఎఐ లైసెన్స్, ఉద్యోగులు నమోదు పూర్తి చేయడంలో సహకరించడం వంటి పనులను నిర్వహిస్తారన్నారు. ఫెర్ఫార్మెన్స్ ఆధారంగా ఇన్సెంటివ్స్ అందిస్తారు - బ్యాంకు రుణం పొందిన తర్వాత రూ.10వేలు, డిపిఆర్ ప్రకారం యూనిట్ స్థాపన, అధికారికత పూర్తయిన తర్వాత మళ్ళీ రూ.10వేలు అందిస్తారన్నారు. 21 సం. నుండి 30 సంవత్సరాలు (01-11-2024 నాటికి)వయస్సు కల్గి, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి, కంప్యూటర్, ఇంటర్నెట్ పరిజ్ఞానం, సొంత ఆండ్రాయిడ్ ఫోన్, ట్రావెల్ చేయుటకు ఇష్టమైన స్త్రీ, పురుషులు, ట్రాన్స్ జెండర్స్ అర్హులన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, నేచురల్ డెవలప్ మెంట్ సంధు అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. వారి మండలంలో ఎంటర్ప్రైజ్ అభివృద్ధికి సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేయడానికి చివరి జనవరి 5న మరిన్ని వివరముల కొరకు నెంబరు: 8885851686 సంప్రదించవచ్చున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : సీని యర్ పాత్రికేయులు నక్క శ్రీను మాతృమూర్తి నక్క వెంకటరత్నం (65) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందడంతో కామయ్యపాలెం వెళ్లి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఎలా జరిగింది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. నక్కశ్రీనును పరామర్శించిన వారిలో గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు రేవా బి ఎజ్రా శాస్త్రి, పాత్రికేయులు, సంఘస్తులు, గ్రామస్తులు ఉన్నారు.

ఎస్పీ ప్రతాప శివకిశోర్‌ను అభినందించిన పులి శ్రీరాములు

విశాలాంధ్ర-ఏలూరు : ఏలూరు నగరం లో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగటానికి పక్కా ప్రణాళికతో తగు చర్యలు తీసుకున్న ఎస్పీ ప్రతాప శివకిషోర్‌ను, జిల్లా పోలీసు అధికారులను, సిబ్బం దిని కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక మండలి మాజీ సభ్యులు పులి శ్రీరాములు అభినందించారు. నగరంలో ఎటువంటి అల్లర్లుగానీ, ఆకతాయి పనులు గానీ జరగకుండా ఎస్పీ స్వయంగా అర్ధరాత్రి 2 గంటల వరకూ బుల్లెట్ బండిపై తిరుగుతూ ప్రధాన రహదారులు, చెక్ పోస్టుల వద్ద, పోలీసు బీట్ల వద్ద తనిఖీ చేయటం సత్ఫలితాలను ఇచ్చిందని పులి శ్రీరాములు అన్నారు. ఇటీవల కాలంలో సైలెన్సర్లు లేకుండా మోటారు సైకిళ్ళు నడపకుండా కట్టడి చేయటం వలన ఈ సంవత్సరమే నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా పోలీసు శాఖపై పులి శ్రీరాములు ప్రశంసలు కురిపించారు.

శివాలయం ప్రధాన అర్చకులు ప్రసాద రావు మృతి

విశాలాంధ్ర -గణపవరం: గణపవరం గ్రామంలో ఉన్న స్వయంభు సువర్ణేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులుగా పని చేస్తున్న చెరుకూరి వరప్రసాదరావు (73) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు సోదరుడు మణిబాబు తెలిపారు. 56సంవత్సరాలుగా శివాలయంలో అర్చకులుగా పనిచేసి మంచి పేరు గుర్తింపు చేసుకున్నట్లు తెలిపారు. ఆయన మృతికి రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్, వర్తక సంఘం అధ్యక్షులు రుద్రరాజు వెంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వి ఎస్ రాజు), పలువురు సంతాపం తెలిపారు.

విద్యార్థులకు ఆముదాల ట్రస్ట్ ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర ముసునూరు: గ్రామీణ అభివృద్ధి – దేశ అభివృద్ధికి పునాది అని భావి ంచి చదువు చదివి ంచు సామాజిక సామాజిక స్పృహతో జీవించు. అంటూ తాము ఆచరించి, నేటి సమాజానికి మార్గదర్శకులైన శ్రీ ఆముదాల తిరుపతయ్య మేరీ రత్నావళి ల ఆశయాలను గత పది సంవత్సరాల క్రితం నుంచి శ్రీ ఆముదాల తిరుపతయ్య మేరీ రత్నావళి (పాపమ్మ) ట్రస్ట్ అధినేత శ్రీ ఆముదాల కాంతారావు అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.గురువారం మేరీ రత్నావళి పుట్టినరోజు ను పురస్కరించుకొని స్వగ్రామం రమణక్కపేటలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు అనేక ప్రోత్సాక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రామ కృష్ణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రసమితి సభ్యులు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ విద్యా ర్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా తప్పనిసరి అని, చదువు తూనే సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపడం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలను అందిపుచ్చు కుంటూ ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని తెలిపారు. సిపిఐ ఎం ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాథ్ గారు మాట్లాడుతూ కన్నతల్లిని, ఉన్న ఊరిని, విద్యను అభ్యసించిన పాఠశాలను మరచిపోకుండా సుదూర ప్రాంతం లో ఉన్నప్పటికీ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కాంతారావుని కొనియాడారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల్లో పోటీ తత్వం అలవర్చుకోవాలని, విద్యను అభ్యసించడానికి పేదరికం అడ్డు కాదని, కృషి పట్టుదలతో ఆశయ సాధనకు పోరాడాలన్నారు. నేడు దేశంలో నిరుద్యోగం పెరిగిందని, 145 కోట్ల జనాభాలో 85 కోట్ల మంది ఏడు రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బొకినాల వెంకటరత్నం, బి.కాంత కుమారి, బి అనూషపాల్గొన్నారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లారైతు సంఘం నాయకులు రాయింకుల లక్ష్మణరావు, జీ రమేష్, పి.డి వాకా నాగరాజు, ఉపాధ్యాయిని శాలిని తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలు బాధ్యతగా ఉండాలి

విశాలాంధ్ర-లింగపాలెం: పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై ఉండాలని మండల విద్యాశాఖ అధికారులు కంఠ రామారావు, జే. రవీంద్ర తెలిపారు. సింగగూడెం హైస్కూలులో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాల యాజమాన్య కమిటీలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలను వివరించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలులో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టాయిలెట్స్ పరిశుభ్రత పై నిత్యం పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు సొంగా నాగేశ్వరరావు,తోట సతీష్, కే.వి.వి. సత్యనారాయణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు వై. రాంబాబు, టి.వెంకన్న శిక్షణఇచ్చారు.కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

కందుల చిట్టిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రజా సేవకుడు, టీడీపీ నాయకుడు ఓ రాగంపేట సర్పంచి కందుల చిట్టి బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం 59 సంవత్సరం లోనికి అడుగుపెట్టిన ఆయనకు తెదేపా నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, కేక్‌లను తినిపించారు. గత 30 సంవత్సరాల క్రితం తన అన్న స్వర్గీయ కందుల కొండయ్య దొరతో ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం నేటికీ ప్రజల ఆధారాభిమానాలతో కొనసాగుతుందని అన్నారు. కానీ ప్రజా సేవలో ఉన్న సంతోష దేనిలో నూ లేదని, జీవితాంతం నన్ను ఆదరించే ప్రజల, అభిమానుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల విజయ్, వినయ్, సాయి, రాంబాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు వితరణ

విశాలాంధ్ర-మండవల్లి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు జనవరి 4వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారని మండవల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బేతపూడి రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేయుటకు 50ప్లేట్లు, 50గ్లాసులు మండవల్లి గ్రామస్తులు మేతుకుల సత్యనారాయణ కళాశాలకి వితరణగా అందించారని తెలిపారు. మధ్యాహ్నం భోజనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తెచ్చుకొనుటకు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ పి.శివకుమారి, ఎస్.కిరణ్ కుమార్ బాబు పాత్రలను దాతలు అందజేయడం జరిగిందని, కళాశాల అభివృద్ధిలో పాలుపంచుకున్నందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్ నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ చెడు వ్యసనాలకు బానిసై చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని నిడమర్రు సర్కిల్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి మూడున్నర కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి గురువారం ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి సూర్యచంద్రరావుతో కలిసి ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగర పరిధిలోని సిటీ హోంగార్డుగా పనిచేస్తున్న మహేందర్‌సింగ్ 2015 సంవత్సరంలో చెడువ్యసనాలకు బానిసై ఉద్యోగం మానేశాడు. అనంతరం చోరీలకు అలవాటు పడి ఉద్యోగం మానేసి హైదరాబాద్ చుట్టు ప్రక్కల పరిధిలో సుమారు 36 స్నాచింగ్, 3 రోబరి నేరాలు చేయగా హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపగా జైల్ నుండి బయటకు వచ్చిన తరువాత కూడా హైదరాబాద్‌లో నేరాలకు పాల్పడుతూ ఉండగా 2024 జులై నెలలో హైదరాబాద్ క్రైమ్ పోలీస్ వారు అరెస్టు చేయగా ఆగష్టు నెలలో బయటకు వచ్చి ప్రస్తుతం వైజాగ్ లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తన బైక్ పై వైజాగ్ వెళ్తూండగా చేబ్రోలు పిఎస్ పరిధిలో బాదంపూడి గ్రామంలో వృద్ధురాలు నడుచుకుంటూ బొమ్మిడి గ్రామం వెళ్తూ వుండగా దానిని గమనించిన మహేందర్ సింగ్ తన బైక్ పై ఆమెను ఎక్కించుకుని మార్గ మధ్యంలో ఆమె మెడలో వున్న బంగారు సూత్రాల త్రాడును తెంపుకుని వెళ్లిపోగా వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు డిఎస్పీ డి.శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో నిడమర్రు సిఐ ఎంవి.సుభాష్, చేబ్రోలు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్, నిడమర్రు ఎస్ఐ ఎన్.వీర ప్రసాద్, గణపవరం ఎస్ఐ ఏ.మణి కుమార్, నిడమర్రు సర్కిల్ సిబ్బంది హెచ్‌సి కె.నాగ రాజు, పిసిలు ఎస్.నాగరాజు, వై.రాజేష్ లు ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామ పరిదిలో మహేందర్ సింగ్ నీ అరెస్ట్ చేసి అతని వద్ద బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో వీరందరినీ ఎస్పీ కిషోర్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాజమహేంద్రవరం వైపు నుండి జగ్గంపేట వైపు వెళ్తున్న బైక్ గ్రామంలో డివైడ్ దాటుతున్న మరో బైక్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామానికి చెందిన అనుశెట్టి కృష్ణమూర్తి,దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామానికి చెందిన రాయుడు గోవింద్, రాయుడు చందులకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి : గండేపల్లి మండలం మురారి గ్రామ వద్ద జాతీయ రహదారి పై డివైడర్‌ను ఢీ కొని ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజమహేంద్రవరం మోరంపూడికి చెందిన సుమారు 25 సంవత్సరాలు వయసు గల ఇద్దరూ యువకులు(ఇద్దరూ కజిన్ బ్రదర్స్), జగ్గంపేట వైపు నుండి రాజమహేంద్రవరం ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. రాత్రి సుమారు ఒంటి గంటన్నర ప్రాంతంలో మురారి గ్రామం వద్ద డివైడర్ను కొట్టారు. (సెల్ఫ్ ఆక్సిడెంట్) ఒకరు స్పాట్‌లో లింగం నవీన్ చంద్(21) మృతి చెందగా, మరొక యువకుడు లింగం సంతోష్ కుమార్ (20) రాజమహేంద్రవరం ఆసుపత్రిలో మృతి చెందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడు కన్నబాబును కలిసిన మురళి రాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మాజీమంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబును ప్రత్తిపాడు నియోజవర్గ వైసీపీ నాయకులు ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా కన్నబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి భారీ గజమాలతో కన్నబాబును సత్కరించారు. కన్నబాబు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. మురళి రాజు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో రాష్ట్రంలో ప్రజలందరూ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మాజీమంత్రి కురసాల కన్నబాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశాన న్నారు. నియోజకవర్గంలో ఎంఎంఆర్ ట్రస్ట్ తరఫున చేస్తున్న సేవా కార్యక్రమాలను మరింత వేగవంతంగా ప్రజలకు సేవలు అందించడానికి ట్రస్ట్ తరఫున ఈ నూతన సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు, నానపల్లి చంటి, బొల్లు నాగేశ్వరరావు, మాగపు శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర - కొత్తపేట : నూతన సంవత్సర వేడుకలలో వచ్చిన పుస్తకాలు, పెన్నులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. కొత్తపేట మం దలం వాడపాలెం హైస్కూల్‌లో పుస్తకాలు పెన్నులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానంతో వచ్చే వారిని పూల దండలు, బుకేలు వంటివి వద్దని విద్యార్థులకు ఉపయోగ కర మైన పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకురావాలని ముందుగా తెలియజేశామన్నారు. వాడపాలెం హైస్కూల్, వానపల్లి హైస్కూల్, బిళ్లకుర్రు కొత్తపాలెం హైస్కూల్‌లలో ఈ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-ఆలమూరు : నిరుపేదలకు తోచిన రీతిన సాయమందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుం దని, ఎంత సంపాదించా మన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమని ప్రముఖ న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ అన్నారు. ఆయన కుమార్తెతో కలిసి మండల కేంద్రమైన ఆలమూ రులో నిరుపేదలైన వృద్ధులకు కొత్త సంవత్సర వేడుకలలో భాగంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ముందుగా వారికి నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ రాబోవు కాలంలో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు, వృద్ధులు పాల్గొన్నారు.

స్పౌజ్ పింఛన్లు అమలు : ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : పింఛనుదారులకు భద్రతా కల్పిస్తూ స్పౌజ్ పింఛన్లను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో స్పౌజ్ కేటగిరీలో మంజూరైన పింఛన్లను ఆయన గురువారం పంపిణీ చేశారు. జగ్గంపేటకు చెందిన కోరుమిల్లి రాజేశ్వరి, కింతాడ పార్వతి, ముగ్గ ముత్యాలమ్మ, దురుపూడి రత్నంలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా సామాజిక భద్రత పింఛన్లు ఎక్కువమందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి, పింఛన్ల పంపిణీలో స్పౌజ్ కేటగిరీ తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను మంజూరు చేయాలనే స్పౌజ్ కేటగిరీ విధానాన్ని ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగ్గంపేట ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, బచ్చల సుధీర్, పంచాయతీ కార్యదర్శి రాజన్ రాజు, సత్యం రాజా, పంచాయతీ సిబ్బంది సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఓఎన్జీసీ నష్టపరిహారం పంపిణీ

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలం కోరంగి గ్రామంలో ఓఎన్జిసి నష్టపరిహారం పంపిణీ కార్యక్రమాన్ని నేడు శుక్రవారం ఉదయం 9.30 గం.లకు తాళ్ళరేవు మండలం కోరంగి చీస 216 ప్రక్కన ాచీ+జ కంపెనీ వారి ద్వారా 2 జిల్లాల 5 నియోజకవర్గములలో 8 మండలాలకు సంబంధించి 69 గ్రామాల అగ్నికుల క్షత్రియ మరియు ఇతరులకు 23,458 మందికి నష్టపరిహారం 148 కోట్లు పంపిణి కార్యక్రమం జిల్లా మంత్రి వర్యులు అచ్చెంనాయుడు మరియు ఇతర మంత్రులు, జిల్లా శాసన సభ్యులు సమక్షంలో జరుగును. కావున ఈ సమావేశమునకు కూటమి నాయకులు కార్యకర్తలు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా సోదరులు హాజరు కావలసిందిగా పిలుపునిచ్చిన తాళ్ళరేవు మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు. ఈ కార్యక్రమానికి సంబంధించి ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, పలువురు టిడిపి నాయకులు టేకుమూడు లక్ష్మణరావు, దాట్ల పృథ్వీరాజ్, వాడ్రేవు వీర బాబు, మందాల గంగ సూర్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, పలువురు కార్యకర్తలు, నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.